# సూర్య

www.suryaa.com

## రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

గురువారం 11 జూలై 2024

పేజీలు : 12




రంగారెడ్డి జిల్లా ( జులై 10): తెలంగాణ స్టేట్ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ గా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఛార్జ్ తీసుకున్న సందర్భంగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ టి యు ఎఫ్ ఐ డి సి ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి,కర్మాంఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నిమల వెంకటేష్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# పేదల కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన స్పీకర్



వికారాబాద్,మేజర్న్యూస్(జూలై10):పేదల కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. బుధవారం వికారాబాద్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ మండలానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గత ప్రభుత్వ పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు మేనిఫెస్టోను సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అమలు చేస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే చేసి తీరుతుందన్నారు.గత ప్రభుత్వం లాగా మాయమాటలు చెప్పి ప్రజల్ని మోసం చేసి ఇచ్చిన మాట మర్చిపోయే ప్రభుత్వం కాదని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు తోడుగా ఉంటుందని, మేనిఫెస్టో చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ అందించే బాధ్యత తనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఎర్రవల్లి జాఫర్, వికారాబాద్ మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు వెంకటరెడ్డి, మోహన్, నాయకులు శివయ్య , తుకారం , బందెల్లి ,మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు లేక అభివృద్ధికి నోచుకోని జల్పల్లి

- నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి
- జల్ పల్లి మున్సిపాలిటీలో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్పల్లి, మేజర్ న్యూస్ (జులై 10): కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం వల్ల జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోవడం లేదని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మిగతా 2లో

# 12న శంషాబాద్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం

### జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి



రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్(జూలై10): శంషాబాద్ మల్లిక కన్వెన్షన్ హాల్లో ఈ నెల 12 తేదీన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాలు జరగనున్నాయని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్కనర్సింహ్మారెడ్డి అన్నారు. బుధవారం సమావేశం ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ... సమావేశాల ద్వారా తెలంగాణ సమాజానికి కృతజ్ఞతలు తెలపడం జరుగుతుందని, .సమావేశంలో కేంద్ర మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు బిజెపి రాష్ట్రంలో వున్నా ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.పార్టీ భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని,2029 సంవత్సరంలో తెలంగాణా రాష్టంలో బిజెపి ప్రభుత్వం ఉంటుందని అన్నారు.కార్యవర్గ సమావేశం ఏర్పాట్లులో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు కొప్పు బాషా, ప్రేమ్ రాజ్ యాదవ్,అంజన్ కుమార్ గౌడ్,మల్లారెడ్డి, శ్రీధర్, జక్కా రవీందర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,యాదయ్య గౌడ్, పగడాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు

# అప్రమత్తంగా ఉండాలి...

★డిఎంహెచ్ఓ పల్వన్ కుమార్

★సీజనల్ వ్యాదుల నియంత్రణకు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(జూలై10):సీజనల్ వ్యాదుల పట్ల వైద్య అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఓ పల్వన్ కుమార్ సూచించారు.బుధవారం ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు పిహెచ్సిల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో సీజనల్ వ్యాదుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మలేరియా, డెంగ్యూ మరియు ఇతర అంటువ్యాధుల నియంత్రణకు యాంటి లార్వల్ మెసురెస్, ఫీవర్ సర్వే చేయడం ద్వారా జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి వారి రక్త పూతలు సేకరించి టి- డైగ్నోస్టిక్స్ ల్యాబ్ ద్వారా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ ఐన వారికి తగు చికిత్స అందే విధంగా జాగ్రత్త పడాలన్నారు.దోమకాటుకు గురి కాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.ప్రతి పిహెచ్సిలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్ ను ఏర్పాటు చేయడం,అత్యవసర కేసులకు చికిత్స చేయడానికి సరిపడా బెడ్స్ రిసర్వ్ చేసుకోవడం, అన్ని పీహె చ్సిలలో యాంటీ స్నేక్ వీనం వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మిగతా 3లో

# పేదలకు విద్య, వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నూతన భవన నిర్మాణానికి రూ.17.50 కోట్లు మంజూరు
- భవన నిర్మాణ పనులు సత్వరపూర్తికి శాయశక్తులా కృషి
- జూనియర్ కళాశాల భవన అసంపూర్తి పనులు రెండునెలల్లో పూర్తిచేసి అందుబాటులోకి తెస్తాం
- కెఎల్ఐ పెండింగ్ పనులు యుద్ధప్రాతిపధికన పూర్తిచేసి నియోజకవర్గానికి సాగునీరు అందిస్తాం
- ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమిపూజలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్న్యూస్(జూలై 10): పేదలకు విద్య, వైద్య అందుబాటులోకి తేవడమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతిని కాంక్షించి సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో శిధిలావస్థకు చేరిన ప్రభుత్వ కమ్యూనిటి హెల్త్సెంటర్ ఆసుపత్రి స్థానంలో 17కోట్ల 50లక్షల రూపాయల నిధులతో చేపట్టే 50 పడకల నూతన ఆసుపత్ర భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతా 2లో

# నిధులు లేక అభివృద్ధికి నోచుకోని జల్‌పల్లి





**మొదటిపేజీ తరువాయి...** గత ప్రభుత్వంలో కేసిఆర్ జల్ పల్లి మున్సిపాలిటీకి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించారని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జల్ పల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.బుధవారం జల్ పల్లి మున్సిపాలిటి 10వ వార్డ్ వాదీ ఏ సాలెహిన్ లో మున్సిపాలిటి అధికారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి పర్యటించారు.పర్యటన లో ఉన్న మున్సిపాలిటి కమిషనర్ వాణి రెడ్డి, ఏఇ అయిషా పై ఆగ్రహం వ్యక్తం చేశారు.శ్రీశైలం ప్రధాన రహదారిపై ఉన్న మట్టి చెత్తను వెంటనే తొలగించాలని ఆదేశించారు.ప్రతి వార్డులో పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.అక్కడి నుంచి వాదీ ఏ సాలెహిన్ లోని బస్తి దవాఖానాను పరిశీలించి ఆసుపత్రి కీ వచ్చే ప్రజలకు. మెరుగైన సేవలు అందించాలని ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు.అనంతరం మీడియాతొ మాట్లాడుతూ. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జల్ పల్లి మున్సిపాలిటి కీ ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతి బస్తీ,ప్రతి ఇంటికి మంచినీరు అందే విధంగా కృషి చేశారన్నారు.ప్రతి వార్డులలో డ్రైనేజీ,రోడ్లు పలు అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించారన్నారు.కానీ అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జల్ పల్లి మున్సిపాలిటికీ కేటాయించిన వంద కోట్ల నిధులు రద్దు చేశారన్నారు.జల్ పల్లి మున్సిపాలిటిలో ఎక్కువ శాతం పేద ప్రజలు నివసిస్తారని,ఇప్పటికీ చాలా బస్తిలో సమస్యలు ఉన్నాయన్నారు. పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని,ప్రజా పాలనా ద్వారా అందరికి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం కన్నా ఎక్కువ నిధులు కేటాయించి అభివృద్ధిలో వెనుక బడి ఉన్న జల్ పల్లి మున్సిపాలిటి కీ స్పెషల్ ప్యాకేజీ ప్రకటించి అభివృద్ధి చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటి కమిషనర్ వాణి రెడ్డి, చైర్మన్ అబ్దుల్లా సాది,జల్ పల్లి మున్సిపాలిటి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లు షర్ఫుద్దీన్ హమేద్, యంజాల జనార్దన్, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఫామిద ఆఫ్జల్,పల్లపు శంకర్, శంషుద్దీన్,ఖాలేద్ మారూస్, కో ఆప్షన్ సభ్యుడు సూరెడ్డి కృష్ణా రెడ్డి,యంజల అర్జున్,నాయకులు మేరాజ్ ఖాన్,అహ్మద్ జాబ్రీ,ఎంఏ హుస్సేన్, సయ్యద్ బదర్, బర్కత్ అలీ, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు చెట్టుకు ఊరి వేసుకొని ఆత్మహత్య



కేశంపేట్, మేజర్ న్యూస్ (జూలై 10) : మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన యార బాలరాజు తండ్రి హన్మయ్య (58) సంవత్సరాలు కులం -గొల్ల అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం అందాజ తొమ్మిదిన్నర గంటల సమయంలో దత్తాయపల్లి గ్రామ శివారులో గల పొలం వద్ద చెట్టుకు ఉరేసుకొని చనిపోయినాడు అని అతని భార్య యాదమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాం అని కేశంపేట్ పోలీసు ఎస్ ఐ తెలిపారు.

# పేదలకు విద్య, వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





**మొదటిపేజీ తరువాయి...** వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ గీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ తాజా మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ నేనావత్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులతో పాటు మాడ్గుల తాజా మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వస్పుల జంగయ్య, వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటి డిఎం అండ్‌హెచ్ఓ, స్థానిక మెడికల్ ఆఫీసర్లు, వివిధ మండలాల నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆమనగల్లుతో పాటు సమీప మండలాల ప్రజలకు వైద్యసేవలందించేందుకు కమ్యూనిటి హెల్త్‌సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తేస్తామన్నారు. గత ప్రభుత్వ ఉదాసీనత వల్ల రాష్ట్రంలో ప్రజలకు విద్య, వైద్య వ్యవస్థ కుంటూపడిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణ, విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఆమనగల్లు అభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కెఎల్ఐ అసంపూర్తి పనులను ఈ యేడాది సెప్టెంబర్ నాటికి యుద్ధప్రాతిపధికన పూర్తిచేసి సాగునీటిని అందిస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తిచేయించి, డిగ్రీ కళాశాల, ఐటిఐ కళాశాలలను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు.అదేవిధంగా నియోజకవర్గంలో టీచర్ల బదిలీలు ప్రమోషన్లను పారదర్శకంగా చేపట్టేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కల్వకుర్తి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకొరకు 200 ఎకరాల స్థలసేకరణకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. యూనివర్సిటికి అనువైన స్థలం దొరికిన వెంటనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయిస్తామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడైనా 150 ఎకరాల స్థలం లభిస్తే నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని ఏర్పాటు చేసేలా కృషి చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లేందుకు కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని ఎమ్మెల్యే ఆరోపించారు. గ్రూప్ 1, 2 ద్వారా నిరుద్యోగుల కోసం ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతున్నదని, ఇప్పటివరకు వివిధ శాఖల ద్వారా 30వేల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే కసిరెడ్డి చెప్పారు. డిఎస్‌సి కొరకు ప్రతిపక్ష పార్టీల నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని, విద్యార్థినీ, విద్యార్థులు, నిరుద్యోగులు వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే చెప్పారు. మంగళవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పెండింగ్ ప్రాజెక్టులు, విద్య, వైద్యంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పెండింగ్ ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రాజెక్టుల పనుల కొరకు నిధుల కొరత లేదని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ప్రాంతవాసి కాబట్టి ఇక్కడి సమస్యలు, కావాల్సిన అభివృద్ధిపట్ల ఆయనకు సంపూర్ణ అవగాహన ఉన్నట్లు చెప్పారు. ఆమనగల్లు పట్టణంలో చేపట్టిన కమ్యూనిటి హెల్త్ సెంటర్ నిర్మాణానికి ప్రస్తుతం కేటాయించిన నిధులు సరిపోకపోతే అధనపు నిధులు మంజూరు చేసేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా హామి ఇచ్చినట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో ఆమనగల్లు మున్సిపాలిటి కౌన్సిలర్లు రాధమ్మవెంకటయ్య, చెక్కల లక్ష్మణ్, కృష్ణ యాదవ్, కృష్ణనాయక్, విజయకృష్ణ, సోనిజయరాం, చెన్నకేశవులు, దివ్యశ్రీకాంత్‌సింగ్, కోఆప్షన్ సభ్యులు మేడిశెట్టి శ్రీధర్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ గీత, వైద్యాధికారులు నాగరాజు, పరీక్షిత్ నరేంద్ర, మండల విద్యాధికారి సర్దార్‌నాయక్, ఎంపిహెచ్ఓ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వస్పుల మానయ్య, నిట్ట నారాయణ, అప్పం శ్రీనివాస్, గాజుల శ్రీను, మల్లయ్య, మెకానిక్ బాబా, సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, బొజ్జ జక్పాల్‌రెడ్డి, గౌని నారాయణగౌడ్, గోకూరి ప్రభాకర్‌రెడ్డి, పులికంటి మైసయ్య, ఖాదర్ ఖాద్రి, దావ ధనుంజయ, విజయ్‌రాథోడ్, ఖాదర్, కరీం, రహీం, ఖలీల్, మహేష్, వస్పుల శ్రీశైలం, రవీందర్ నాయక్, బాబా, సురేష్, కుమార్‌గౌడ్ , ఆరిఫ్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్తల మధ్య గొడవ ...

# పిల్లలతో సహా భర్త ఆత్మ హత్యాయత్నం


- ఏకంగా కట్ట పై నుంచి చెరువులోకి దూసుకెళ్లిన కారు
- స్థానికులు గమనించడంతో క్షేమంగా బయటపడ్డ తండ్రి ముగ్గురు పిల్లలు
- ఆత్మహత్యయత్నానికి ముందు తాను చనిపోతున్నట్లు శ్రద్ధాంజలితో స్టేటస్
- తన సోదరుడికి ఫోన్ చేసి తాను చనిపోతున్నట్లు సమాచారం అందించిన అశోక్
- ఆర్థిక కారణాలతో భార్యాభర్తల మధ్య విభేదాలే ఈ అఘాహిత్యానికి దారితీశాయా ?
- కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించిన పోలీసులు





అబ్దుల్లాపూర్ మెట్, మేజర్‌న్యూస్ (జూలై-10) : ఆర్థిక కారణాలతో భార్యాభర్తల మధ్య చెలరేగిన గొడవ ఏకంగా కన్న పిల్లలతో సహా తండ్రి ఆత్మహత్య చేసుకునేలా దారితీసింది. అప్పుల హూబిలో కూరుకుపోయిన తండ్రి కర్కశత్వం పిల్లల పాలిట శాపంగా మారింది. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ హృదయ విధారకరమైన సంఘటన పలువురిని కలిచివేసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలో అల్మాస్‌గూడలో నివాసం ఉండే అశోక్ దంపతులకు ఒక కొడుకు ఇద్దరు కూతుళ్లు. శ్లాబ్ మిల్లర్ కాంట్రాక్టర్‌గా పని చేసే అశోక్‌కు కుటుంబ నిర్వాహణ, తన కాంట్రాక్ట్ విషయంలో అప్పులు చేయాల్సి వచ్చింది. వాటిని తీర్చేందుకు మరోచోట అప్పు చేశాడు. అప్పుల మీద అప్పులు చేయడంతో అశోక్ పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయాడు. దీంతో మానసికంగా కృంగిపోయిన ఆశోక్ తన చావే పరిష్కారమని భావించి తన పిల్లల్ని సైతం హంతమొందించడానికి నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 7 గంటల సమయంలో వాకింగ్‌కు వెళ్ధామని తన ముగ్గురు పిల్లల్ని కారులో ఎక్కించుకొని ఇంటి నుంచి బయలుదేరాడు. అబ్దుల్లాపూర్‌మెట్ సమీపంలోని ఇనాంగూడ చెరువు వద్దకు ఉదయం 8 గంటలకు చేరుకున్నాడు. కట్ట పై నుంచి కారు వెళ్లే అవకాశం లేకపోయిన బలవంతంగా కారును ముందుకు తీసుకెళ్లాడు. ఇది గమనించిన అక్కడే ఉన్న స్థానికులకు అనుమానం వచ్చింది. వారు చూస్తుండగానే ఏకంగా కట్ట పై నుంచి కారును చెరువులోకి వేగంగా తీసుకెళ్లాడు. ఇది గమనించిన పక్కనే ఉన్నవారు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. వారు చూస్తుండగానే కారు మునిగిపోతుండగా కారులోంచి బయటికి వచ్చి కారు పైకి ఎక్కాలని సూచించారు. దీంతో నలుగురు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కారు పైకి ఎక్కారు. అక్కడున్న స్థానికులు మరికొంత మందికి ఫోన్ చేయడంతో వెంటనే వారు





కూడ అక్కడి చేరుకొని తాళ్లు, ట్యూబ్ సహాయంతో ప్రాణాలకు తెగించి ఒక్కొక్కరిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. చెరువులో మునిగిపోతున్న వారిని ప్రాణాలతో సురక్షితంగా బయటికి తీయడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మీర్‌పేట పోలీసులకు సమాచారం అందించి వారికి అప్పగించారు. కాగా మీర్‌పేట పోలీసులు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి అశోక్ అతని పిల్లల్ని అప్పగించినట్లు తెలిసింది.

# సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి...


సమావేశంలో పాల్గొన్న వైద్యాధికారులు.

మొదటిపేజీ తరువాయి... అదే విధంగా తగినంత ఓఆర్ఎస్ పాకెట్స్ నిల్వలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉంచుకోవాలని ఆదేశించారు. వ్యాధుల నియంత్రణకు వివిధ శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న అన్ని లెప్రసీ కేసులను ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ముఖ్యంగా గర్భిణీలకు అన్ని రకాల సేవలు అందించి సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు.నేడు జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించి కుటుంబ నియంత్రణ మరియు పిల్లల మధ్య ఎడం గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అధిక బిపి, మధుమేహము మరియు మానసిక సమస్యలు ఉన్న వారిని గుర్తించి వారికి ఇంటి దగ్గరే మందులు అందే విధంగా జాగ్రత్తపడాలన్నారు. ప్రతి గురువారము పాఠశాలలలో ఐరన్ ఫోలిక్ మాత్రలు విద్యార్థుల చేత మ్రింగించాలని తెలిపారు. జులై 25 నుండి ఆగస్టు 15 వరకు పాఠశాల విద్యార్థులకు మరియు బడి బయట పిల్లలకు మెదడు వాపు వ్యాధి నియంత్రణకు ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందని అందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్లను సిద్ధం చేసుకోవాలని మరియు ప్రస్తుతం జరుగుతున్న స్టాప్ డయేరియా క్యాంపియన్‌లో ఓఆర్ఎస్ మరియు జింక్ కార్నర్ పాయింట్ ల ను గుర్తించాలని, పాఠశాల మరియు రెసిడెన్షియల్ హాస్టల్లో విద్యార్థులకు పరిశుభ్రత మరియు హ్యాండ్ వాషింగ్ గురించి అవగాహన కలిగించాలని, పరిసరాలు, కిచెన్, భోజనశాల ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ జీవరాజ్, డాక్టర్ సాయి బాబా మరియు జిల్లా పరిధిలోని అందరు వైద్యాధికారులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ఇద్దరికి 10 ఏళ్లు కారాగార శిక్ష

- 2000 రూపాయల జరిమానా
- జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి


జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 10): 2013 సంవత్సరంలో యాలాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యాయత్నం నేరంలో ఇద్దరు నిందితులకు బుధవారం పది సంవత్సరాల జైలు శిక్ష 2000 రూపాయల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ - సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి తీర్పు ఇచ్చిన్నట్లు జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. అట్టి కేసుకు సంబందించిన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. 2013 సంవత్సరంలో యాలాల మండలం, గిరిజాపూర్ గ్రామంలో తమ పాలివాళ్లు బోరింగ్ లో నీళ్ళు తక్కువ అవుతాయని పొలం దగ్గర బోరింగ్ వేయుటకు బోరుమోటారు రానిస్త లేరు. బోరింగ్ వేయనిస్తలేరని మనసులో పెట్టుకొని నిందితులు ఏ1)మైలారం చిన్న అంబ్రాప్ప(35) తండ్రి పెద్ద హనుమంతు, ఏ2)మైలారం పెద్ద వెంకటప్ప(30) తండ్రి పెద్ద హనుమంతు. బాధితుడు మైలారం వెంకటప్ప తండ్రి చిన్న హనుమంతు, వారి కుటుంబ సభ్యులతో పలుమార్లు గొడవపడ్డారు. 2013వ సంవత్సరం మే 29వ తేదీన తెల్లవారు జమున 4 గంటలకు బోరింగ్ వేయుటకు బోరుమోటారును నిందితులు పొలం దగ్గరకు తీసుకొని వచ్చారు. ఈ విషయం తెలిసి బాధితుడు మైలారం వెంకటప్ప తండ్రి చిన్న హనుమంతు వెళ్ళగా ఇతనిని చంపివేయాలని నిందితులు కట్టెలతో కొట్టగా రక్తగాయలయ్యాయి. భాదితునికి చికిత్స నిమిత్తం తాండూర్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించగా మెరుగైన చికిత్స కొరకు అక్కడి నుండి హైదరాబాద్ కి తీసుకొని పోవడం జరిగిందని భాదితుని తమ్ముడు మైలారం విజయ్ తండ్రి మైలారం చిన్న హనుమంతు నుండి ఫిర్యాదురాగా అప్పటి యాలాల్ ఎస్ఐ నాగార్జున కేసునమోదు చేయడం జరిగింది. అనంతరం అప్పటి కరణ్ కోట్ సిఐ ఎం.రవి కేసును దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్ - సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి నిందితులు ఏ1)మైలారం చిన్న అంబ్రాప్ప తండ్రి పెద్ద హనుమంతు, ఏ2)మైలారం పెద్ద వెంకటప్ప తండ్రి పెద్ద హనుమంతులను పది సంవత్సరాల జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా పని చేసిన మొదటి ఐఓలు అప్పటి యాలాల్ ఎస్ఐ నాగార్జున , రెండవ ఐఓ అప్పటి కరణ్ కోట్ సిఐ రవి, ప్రస్తుత ఎస్ఐ శంకర్, ప్రస్తుత సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్, అదనపు పీపీలు నారాయణ్ గౌడ్, రవి కుమార్, సిడిఓలు శ్రీశైలం, బ్రీఫింగ్ ఆఫీసర్లు వీరన్న, గత కరణ్ కోట్ ఇన్స్పెక్టర్ రాంబాబు గార్లులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 10) : మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు కోరారు. బుధవారం శామీర్‌పేట మండలం తుంకుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ రాజేశ్వరరావు అధ్యక్షతన కమిషనర్ వెంకట గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి పార్టీలకతీతంగా కౌన్సిలర్లు సహకరించాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. వచ్చే బోనాల పండుగ ఏర్పాట్లపై కౌన్సిలర్లతో చర్చ జరిపారు. వనమహోత్సవ కార్యక్రమంలో అత్యధికంగా మొక్కలు నాటాలని చైర్మన్ కోరారు. మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ కొరకు మున్సిపల్ ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను ప్రారంభించి పూర్తి చేయాలని ఈ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రావణ్ కుమార్, డిప్యూటీ ఈ ఈ సునీత, ఆర్ ఐ భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రేణుక, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ , ఎస్ బి ఏ ఈ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 10) :మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. మొక్కలు నాటడం వల్లే వర్షాలు సంవృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు నిండి భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంపకం ఎంతో అవసరమన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ ఉందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక అధికారి సుభాషిణి, ఎంపీడీవో హిమబిందు, ఎంపీవో విఠలేశ్వర్, ఈసీ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి రియాజుద్దీన్, పంచాయతీ సిబ్బంది, నాయకులు తదితరులు ఉన్నారు.

## హిమాయత్‌సాగర్ చెరువును సందర్శించిన మేయర్ లతాప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 10) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు మంచినీటి సదుపాయాన్ని కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ స్పష్టం చేశారు. కార్పోరేషన్‌లో ప్రజలందరికీ నీటిని చేరువ చేస్తామన్నారు. బుధవారం మేయర్ జలమండలి అధికారులతో కలిసి హిమాయత్‌సాగర్ చెరువును సందర్శించారు. కార్పోరేషన్‌కు ఎలాంటి ఆటంకం తలెత్తకుండా నీటి సరఫరా ఏ విధంగా చేపట్టవచ్చనే అంశంపై చర్చించారు. వాటర్ ప్రెషర్ ఫిల్టర్స్ గ్రిడ్ ఏర్పాటు చేసి కార్పోరేషన్‌కు నీళ్లు సరఫరా చేసే విషయంలో అధికారులతో మాట్లాడారు. అనంతరం మణికొండ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ఫిల్టర్ గ్రిడ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. అధికారులతో చర్చించి సాధ్యమైనంత తొందరలోనే కార్పోరేషన్‌లో హిమాయత్‌సాగర్ నీళ్లను అందించే విధంగా చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. కార్పోరేషన్‌లోని అన్ని ప్రాంత్ఛలకు మంచినీటిని అందించే ందుకు నిరంతరం అధికారులతో చర్చిస్తున్నట్లు వివరించారు. అధికారులు సైతం ఈ మేరకు పనులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం వీ ఏ పవర్ 80 ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన విద్యుత్ అధికారులు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 10) : 80 ఎం వీ ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను విద్యుత్ ఉన్నతాధికారులు ప్రారంభించారు. బుధవారం శామీర్‌పేట మండలం లాల్ గడి మలక్ పేట పరిధిలోని 132 కేవీ సబ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన 80 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రారంభించారు. ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో తుర్కపల్లి జీనోమ్ వాలీ, శామీర్‌పేట మండలం, మూడు చింతల పల్లి మండలం, మేడ్చల్ మండలంలోని ఇండస్ట్రియల్, కమర్షియల్, గృహ విద్యుత్ వినియోగ దారులకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట సబ్ డివిజన్ ఏడిఈ రమణారెడ్డి, అలియాబాద్ ఏఈ శ్రీనివాస్ గౌడ్, విద్యుత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు పనులకు తొలిగిన అడ్డంకులు

- ఈనెలాఖరులోగా రోడ్డు పనులు ప్రారంభం
- రూ.26కోట్లతో ముడిమ్యాల కంచె అభివృద్ధి
- టూరిజం తరహాలో తీర్చిదిద్దుతాం
- చింపుల సత్యనారాయణరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 10) ః నాలుగు లైన్ల రోడ్డు పనులకు అడ్డంకులు తొలగిపోయాయని, ఈ నెలాఖరులోగా రోడ్డు పనులు ప్రారంభమవుతాయని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అప్ప జంక్షన్-మన్నెగూడ నాలుగు లైన్ల రోడ్డు పనులు కాంట్రాక్ట్, అధికారుల నిర్లక్ష్యంతో ఆగిపోయిందని మండిపడ్డారు. కాంట్రాక్టర్, అధికారులు కుమ్మకై కాలయాపన చేశారని విమర్శించారు. అప్ప జంక్షన్-మన్నెగూడ నాలుగు లైన్ల రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి నేషనల్ హైవే అధికారులను ఆదేశించారని తెలిపారు. రోడ్డు పనులకు అడ్డంకులు తొలగిపోయాయని, ఈనెలాఖారులోగా రోడ్డు పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. నాణ్యతతో రోడ్డు పనులు జరుగుతాయన్నారు. ముడిమ్యాల కంచెను అభివృద్ధి చేసేందుకు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ రూ.13కోట్లు, నేషనల్ హైవే అధికారులు రూ.13కోట్లు మొత్తం రూ.26కోట్లతో కంచెను అభివృద్ధి చేసి టూరిజం తరహాలో తీర్చిదిద్దినట్లు తెలిపారు. టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చెందితే చుట్టుపక్కల ప్రజలకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, సొసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, దావల్గారి గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, భీమయ్య, బాలయ్య, మాజీఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పాండు, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, మున్నూర్ జనార్ధన్, మాణిక్యం, సుశాంత్ తదితరులు ఉన్నారు.

# ఆంక్షలు లేకుండ రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేయాలి

- రైతులు,కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా ద్వారా ఇస్తామన్న ఎకరాకు రూ.15వేలను తక్షణమే విడుదల చేయాలి
- ఎన్నికల మెనిఫెస్టోలోఉపాధి,వ్యవసాయకూలీలకు ఇస్తామన్న రూ.12వేలను విడుదల చేయాలి
- కేంద్ర ప్రభుత్వ ఫసల్‌భీమా యోజనను తెలంగాణలో అమలుచేస అన్నదాతలను ఆదుకోవాలి
- బిజెపి కిసాన్‌మోర్చా మెదక్ జిల్లా ఇంచార్జ్‌గా రెండోసారి నియమితులైన రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మేటి వెంకట్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 10): అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో 2లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చ ఆరు నెలలు గడిచాక రైతుల రుణమాఫీకి ఆంక్షలు పెట్టజూస్తున్నట్లు బిజెపి కిసాన్‌మోర్చా మెదక్ జిల్లా ఇంచార్జ్‌గా రెండోసారి నియమితులైన బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మేటి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఎలాంటి ఆంక్షలు లేకుండా అర్హత వున్న రైతులందరికి ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తుమ్మేటి వెంకట్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులకు పంటల పెట్టుబడికి రైతుభరోసా పథకం ద్వారా ఎకరాకు 15వేల రూపాయలు ఇస్తామని, ఉపాధిహామి, వ్యవసాయ కూలీలకు యేడాదికి 12వేల రూపాయల ఆర్థిక భరోసానిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికి వానాకాలం పంటల సాగు ఆరంభమై నెలరోజులు కావస్తున్నా నేటికి రైతుభరోసా అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికే పంటల పెట్టుబడికి రైతులు వేల రూపాయల పెట్టుబడులు పెట్టి వర్షాలు సమృద్ధిగా లేక పంటల సాగుకు తెచ్చిన అప్పుల భయంతో ఆందోళనకు గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతుభరోసాను అమలుచేసి అర్హులైన ప్రతి రైతుకు పంటల పెట్టుబడి సాయం అందించాలని కోరారు. అతివృష్టి, అనావృష్టిలతో పంటలు నష్టపోయి రైతులు ఇబ్బందులకు గురికాకుండ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్‌భీమా యోజన పథకాన్ని తెలంగాణలో వెంటనే అమలుచేయాలని తుమ్మేటి




వెంకట్‌రెడ్డి కోరారు. ఈ మేరకు బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్రకమిటి పిలుపుమేరకు బుధవారం మెదక్ జిల్లాలో రైతు సత్యాగ్రహం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా ఇంచార్జ్‌లను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు

భారతీయ జనతాపార్టీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి బుధవారం తెలంగాణవ్యాప్తంగా బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా ఇంచార్జ్‌లను నియమించినట్లు తుమ్మేటి వివరించారు. ఈసందర్భంగా మెదక్ జిల్లా ఇంచార్జ్‌గా తనను రెండో పర్యాయం నియమించగా ఆదిలాబాద్‌కు జె. రామరాజు, మంచిర్యాల్‌కు కె. జగన్‌రెడ్డి, నిర్మల్‌కు పి. గంగారెడ్డి, కొమురంభీమ్ ఆసీఫాబాద్‌కు ఎం.మోహన్‌రావు, నిజామాబాద్‌కు ఎం. గంగారెడ్డి, కామారెడ్డికి పి.మహిపాల్‌రెడ్డి, కరీంనగర్‌కు పి. మహిపాల్‌రెడ్డి, జగిత్యాల్‌కు కె.నేతాజీ, పెద్దపల్లికి టి. శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల భరత్‌భూషన్, సంగారెడ్డికి ఎస్.నర్సింహ్మారెడ్డి, సిద్ధిపేటకు ఎన్. శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి అర్బన్‌కు జి. రాజేందర్‌రెడ్డి, వికారాబాద్‌కు బి. మారుతికిరణ్‌గౌడ్, మేడ్చల్ అర్బన్‌కు వి. శేఖర్‌రెడ్డి, మేడ్చల్ రూరల్‌కు పి.సత్యనారాయణరెడ్డి, నల్గొండకు ఎం.అంజయ్యయాదవ్, సూర్యపేట్‌కు సీతారాంరెడ్డి, యాదాద్రిభోన్‌గిరికి కె. అశోక్‌రెడ్డి, మహబూబ్‌నగర్‌కు జె. గోవర్ధన్‌గౌడ్‌లతో పాటు మరో 15మందిని వివిధ జిల్లాల ఇంచార్జ్‌లుగా కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి నియమించినట్లు తుమ్మేటి వెంకట్‌రెడ్డి వివరించారు.

# మున్సిపల్ సిబ్బందికి కార్మికులకు బట్టలు, సబ్బులు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్‌లు

గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 10) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ప్రజల కోసం నిరంతరం పని చేసే కార్మికులకు అండగా ఉంటామని మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ గోపాల విజయబాబులు అన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో మున్సిపాలిటీ కార్మికులకు బట్టలు, సబ్బులు పంపిణీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు ప్రజల కోసంశక్తివంఛన లేకుండా పని చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు పారిశుద్ధ్య సమస్యలు ఎదుర్కొకుండా తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పని చేస్తారన్నారు. అలాంటి మున్సిపల్ సిబ్బందికి తమ వంతుగా సహకరిస్తున్నామన్నారు. మున్సిపల్‌సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# బాల్య మిత్రునికి ఎమ్మెల్యే వీర్లపల్లి ఘన సత్కారం

★నందిగామ వార్త రిపోర్టర్ యాదయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 10): నందిగామ మండల కేంద్రంలో బుధవారం తన చిన్ననాటి స్నేహితుడు, వార్త నందిగామ మండల రిపోర్టర్ ధార యాదయ్య జన్మదిన వేడుకలను స్థానికులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిధిగా హాజరై తన బాల్యమిత్రుడు యాదయ్యను పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందమయ జీవనాన్ని కొనసాగించి పాత్రికేయవృత్తిలో ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జినుగుంట్ల నవీన్ గౌడ్, నవాబ్‌పేట్ రాజశేఖర్‌గౌడ్, సతీష్, మాజీ సర్పంచ్ పూల గోపాల్, అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌ని ప్రారంభించిన నరేందర్‌రెడ్డి...



మణికొండ, మేజర్ న్యూస్(జులై 10)ః మణికొండ మున్సిపల్‌లోని మణికొండ శివాలయం వద్ద నూతన ట్రాన్స్‌పార్మర్‌ని ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలోని ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కారం దిశగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ రాజేందర్‌రెడ్డి, కౌన్సిలర్ వసంత్‌చౌహన్, నాయకులు వై.నరేష్, ఎమ్.రాఘవరెడ్డి, సి. బీరప్ప, బి. శ్రీరాములు, కె. శ్రీనివాస్‌రెడ్డి, బి. రవికాంత్‌రెడ్డి, ప్రబాకర్‌రెడ్డి, రాజేష్, గంగాధర్, దేవేందర్, సత్యం, శ్రీనివాస్ చౌదరి, కాంట్రక్టర్ శ్రీనివాస్, ఆలయ పూజారి మల్లికార్జున శర్మ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్స్ డే సందర్భంగా ఆశా వర్కర్ల నిరసన




బాలాపూర్ మేజర్ న్యూస్( జులై10): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్లు కార్మికుల హక్కులు దినోత్సవం (డిమాండ్స్ డే ) పురస్కరించుకొని బుధవారం ఆశా వర్కర్లు బాలపురు చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లు సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ర్యాలీ తో బాలాపూర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వి. శేఖర్ యాదవ్ మాట్లాడుతూ... మూడోసారి దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను అణచి వేయాలని చూస్తుందని, ఆశా వర్కర్లు మున్సిపల్ ఉద్యోగులు అధిక శాతం మహిళలు పనిచేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలను 26 వేలు ఇవ్వాలని వీరికి ఇన్సూరెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వేతనం అమలు చేయాలని వీరికి ఇన్సూరెన్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాబోయే కాలంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఆశా అధ్యక్షులు లీలావతి, ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, కోశాధికారి బి. సుజాత, సభ్యులు కౌసల్య వరలక్ష్మి,సత్యవతి, సుజాత, రజిని, అనిత, మంజుల, పుష్ప, హేమలత, రజిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండల తాజా మాజీ ప్రజాప్రతినిధుల వీడ్కోలు సన్మాన కార్యక్రమం

- జడ్పీటిసి,ఎంపీటీసీ, సర్పంచ్ లకు ఘనంగా సన్మానించిన పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు
- ముఖ్య అతిథితులుగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు రమేష్ మహారాజ్



మాజీ జడ్పీటీసీ,ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న దృశ్యం.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జూలై10):పెద్దేముల్ మండల పరిధిలో తాజా మాజీ జడ్పీటీసీ దారాసింగ్ కు మరియు మండలం లోని వివిధ గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులకు పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ తరపున ఘనంగా వీడ్కోలు సమావేశం మరియు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు రమేష్ మహారాజ్ హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

మాట్లాడుతూ........ ప్రజా ప్రతినిధులకు సన్మానం చేయడం చాలా సంతోషకరమైన విషయం అని,వికారబాద్ జిల్లాలోనే 35 సంవత్సరాలు నిరంతరం ప్రజా సేవలో ఉన్న వ్యక్తి జడ్పీటిసి ధారసింగ్ అని,యువతరానికీ జడ్పీటిసి ధారసింగ్ మార్గదర్శి అని తెలిపారు.చాలా వరకు హ్యాట్రిక్ సర్పంచ్ లు సభలో ఉన్నారు అని,ఇక్కడ ఉన్న యువకులు,మాజీలందరు మళ్ళీ ఎన్నికలకు సిద్ధం కావాలి అని త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండే అవకాశం ఉంది అని,గ్రామాలలో పార్టీ నాయకులు అందరూ ఐక్యంగా ఉండి మన అభ్యర్థులు గెలిచే విధంగా పని చేయాలి తెలిపారు. పదేళ్ళ బి ఆర్ ఎస్ పార్టీ పాలనలో రాష్ట్రం అప్పుల పాలయ్యింది అని మన కాంగ్రెస్ ప్రభుత్వం లో విద్య , వైద్యం, సాగు నీరు కు ప్రాధాన్యత ఉంటుంది అని,కోట్ పల్లి ప్రాజెక్టు ద్వారా అదనంగా మరో 800 ఎకరాలు సాగు నీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి అని,దీనితో 10,000 ఎకరాలకు నీరు అందించే సామర్థ్యం తో కోట్ పల్లి ప్రాజెక్టు మరమత్తులు చేస్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మనోహరన్న అభిమానులు పాల్గొన్నారు.

# రేపు కుల్కచర్లలో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- కుల్కచర్ల తహశీల్దార్ మురళీధర్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 10):కుల్కచర్ల మండల కేంద్రంలోని రేపు రైతు వేదిక ఆవరణలో కల్యాణ లక్ష్మీ, షా?దీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కుల్కచర్ల తహసిల్దార్ మురళీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా 140 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# కెజిబివిలో ఇంటర్ సీఈసీలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

- కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 10):కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూరి భా గాంధీ విద్యాలయం మహిళ కళాశాలలో తెలుగు మీడియం మొదటి సంవత్సరం సీఈసీ గ్రూప్ లో మిగిలిన 10 సీట్ల భర్తీకి ఆసక్తిగల విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని కస్తూరి భా గాంధీ విద్యాలయం కళాశాల ప్రిన్సిపల్ దేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత వెనుకబడిన పేద విద్యార్థినులు,తల్లిదండ్రులు లేని పిల్లలు, ఒంటరిగా ఉన్న పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

# సర్కార్ స్కూల్ పరిస్థితి వర్ణనాతీతం..!

- ప్రభుత్వం మారిన సమస్యలు మాత్రం అంతే...!
- పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించక పోతే ఆందోళన చేస్తాం...బిజెపి కీసర గ్రామ శాఖ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ రెడ్డి



హరిజన వాడ పాఠశాలన సందర్శించిన భాజాపా గ్రామశాఖ అధ్యక్షులు బండారు శ్రీనివాస్‌రెడ్డి బృందం.

కీసర,మేజర్ న్యూస్(జులై,10): విరిగిన గేట్లు..ఊడిన తలుపులు..కంపు కొడుతున్న మరుగు దోడ్లు.. మూత్రశాలలు, చెత్తా చెదారంతో నిండుకున్న అవరణలు..దుమ్ము పట్టిన బెంచీలు.. ఇది మేడ్చల్ మల్కాజ్ గిరి గిరి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల దుస్థితి.. ప్రభుత్వం మారినా.. సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి. గత ప్రభుత్వం 'మన ఊరు.. మన బడి',ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ' అమ్మ ఆదర్శ పాఠశాల' స్కీముల పేరిట సర్కారీ స్కూళ్ల అభివృద్ధి కోసం కోట్ల రూ.లు వెచ్చించిన బడుల స్థితి గతులు ఏ మాత్రం మారలేదు. నాసిరకం పనులతో కాంట్రాక్టర్లు, విద్యా శాఖ అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల ప్రభుత్వ బడుల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. మౌలిక వసతులకు 12 కోట్లుమేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో 375 ప్రభుత్వ పాఠశాలు, 22 ప్రాథమికోన్నత పాఠశాలలు, 108 ఉన్నత పాఠశాలలు, 10 ఎయిడెడ్ పాఠశాలలు మొత్తం కలిపి 515 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన 'అమ్మ ఆదర్శ పాఠశాలలు' స్కీమ్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.12.01 కోట్లను కేటాయించారు. ఈ నిధులతో 286ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం అత్యవసర



హరిజనవాడ ప్రభుత్వ పాఠశాల మరుగుదొడ్ల దుస్థితి.



చెత్త చెదారంతో నిండిపోయిన హరిజనవాడ పాఠశాల ఆవరణ.

పనులు అనగాఎలక్ట్రిసిటీ, తాగునీరు, మరుగు దోడ్లు, బాలికల మరుగుదోడ్లు, మైనర్ రిపేర్‌పనులను చేపట్టాలని నిర్ణయంతీసుకున్నారు. కానీ జిల్లాలోని మెజారిటీ పాఠశాలలు సమస్యలతోసతమతమవుతున్నాయి.ఉదాహరణకు కీసర మండలంలోని హరిజన వాడలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మరుగు దోడ్లు చెత్త చేదారం తో నిండిపోయాయి.మూత్రశాలలు నిండి పోయి కంపు కొడుతున్నాయి. పాఠశాల అవసరం అంతా చెత్త , దుమ్ము ధూళితో నిండిపోయింది. పాఠశాల పరిశుభ్రత పై విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదుచేసినపట్టించుకోవడం లేదని వాపోతున్నారు. తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు బుధవారం కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ రెడ్డి స్థానికులతో కలిసి స్కూల్ ను సందర్శించగా, స్కూల్ లో అపరిశుభ్రత తాండవిస్తోంది.

తక్షణమే బాగు చేయాలి...బండారు శ్రీనివాస్ రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాలల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని 6 గ్యారంటీల హామిలిచ్చింది. నిధులన్ని ఉచితాలకు తరలిస్తోంది. విద్యా, వైద్యం కోసం నిధులను ఖర్చు చేయడంలేదు. అమ్మ ఆదర్శ పాఠశాల కోసం నిధులను కేటాయించినా.. ఖర్చుమాత్రం చేయడంలేదు. పాఠశాలలో మెరుగైనప్రభుత్వవసతులుకల్పించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిస్తున్నారు.



# విద్యుత్ షాక్‌తో మేక, ఎద్దు మృతి



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మేక

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 10): విద్యుత్ షాక్‌తో మేక, ఎద్దు మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలో జరిగింది. హుసేన్‌పూర్ గ్రామంలో కురువ బీరప్పకు చెందిన మేక రోజు మాదిరిగా బుధవారం తన వ్యవసాయ పొలంలో మేత మేస్తుండగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడిక్కడే మృతి చెందింది. మృతి చెందిన మేక విలువ రూ. 20 వేలు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు. అదే విధంగా పలుగురాళ్ల తండాలో మునిగారి సాయిలుకు చెందిన ఎద్దు వ్యవసాయ పొలంలో మేత మేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడిక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ రూ. 50 వేలు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు. ఈ సంఘటనల్లో నష్టపోయిన తమకు ఆర్థిక సహాయం అందించాలని బాధిత రైతులు కోరారు.



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఎద్దు

సూర్య

గురువారం
11 జూలై 2024

# దావూద్ ఖాన్ గూడలో దళితుల భూములను పరిశీలించిన కే ఎల్ ఆర్

★దళితులు వారి తాతల నుంచి దున్నుకొని బతుకుతున్నారు

★కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఇస్తాం...



బాలాపూర్ మేజర్ న్యూస్ (జులై 10): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని దావుత్ ఖానా గూడ లో దళితలు భూమిని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి తో పాటు పలువురు నాయకులు పరిశీలించారు. దావుత్ ఖాన్ గూడ సర్వేనెంబర్ 2 భూమి గురించి పూర్తి వివరాలు గుడ్ల శ్రీనివాస్ ప్రజాప్రతినిధులకు వివరించి చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ మాట్లాడుతూ.... బడంగ్పేట్ దావూద్ ఖాన్ గూడ సర్వే 02 భూమి ఇది దళితులకు చెందిన భూమి ఇక్కడి భూములు తాతల నుంచి దున్నుకొని బతుకుతున్నారనీ అన్నారు. కావున మిగిలిన భూమి 300 కుటుంబ లకు పట్టాలు చేసి ఇస్తాము హామీ ఇచ్చారు. ఇల్లు కట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ 5 లక్షల ఇస్తామని పేర్కొన్నారు. ఈ భూమి దగ్గరకి ఏ అధికారి కూడా రారు, కబ్జా లు చేసి కట్టిన ఇళ్ల పైన చర్యలు తీసుకోవాలిని ఆయన తెలిపారు. దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అభయం ఇస్తున్నామన్నారు. మీ జాగలు మీకే అని కెఎల్ఆర్ ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి , దేపా భాస్కర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పుట్టగాళ్ల జగన్ , గోవర్ధన్ రెడ్డి, గట్టు బాలక్రిష్ణ, అమృత నాయుడు, అనిత, పద్మ, అరుణ, శ్రీరాములు, ప్రజా ప్రతినిధులతోపాటు చిత్రం కుటుంబ సభ్యులు కర్రె రమేష్, కర్రె ఉమాకాంత్, కర్రె సురేష్, గుడ్ల రాములు, కర్రె ముత్యాలు, గుడ్ల మహేందర్, రొడ్డ ధనరాజ్, రొడ్డ యాదయ్య, పుట్టగాళ్ల జంగయ్య, కర్రె ముత్తయ్య, రొడ్డ సుధాకర్, పుట్టగాళ్ల మల్లేష్, పుట్టగాళ్ల మధు, పుట్టగాళ్ల రాజ్ కుమార్, గుడ్ల జ్ఞనేశ్వర్, గుడ్ల రాజు, రొడ్డ బిక్షపమ్మ, పుట్టగాళ్ల అండలు, రొడ్డ విజయ, రొడ్డ అనిత గుడ్ల రాధ, కర్రె అనిత, రొడ్డ కుమార్ ఇంకా వందలాది మంది చిత్రం కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మాడ్గుల నూతన సి.ఐకు అందుగుల కాంగ్రెస్ నాయకుల సత్కారం



మాడ్గుల, మేజర్న్యూస్ (జూలై 10): మాడ్గుల మండల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన పలుస నాగరాజుగౌడ్ను బుధవారం అందుగుల తాజా మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, సింగిల్విండో డైరెక్టర్ కొప్పుల జగన్గౌడ్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ నాగరాజుగౌడ్ను శాలువాలతో సత్కరించి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. సి.ఐని సత్కరించినవారిలో కాంగ్రెస్ నాయకులు రమేష్, అందుగుల వెంకటయ్యప్రజాపతి, దామర్ల వెంకటయ్య, ముచ్చర్ల వెంకటయ్య, బైకని అంజయ్య, బషీరోద్దీన్ , కొప్పుల యాదయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

## కస్తూరిబా గాంధీ పాఠశాల భవనాన్ని వెంటనే ప్రారంభించాలి

★ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి సింగిల్విండో చైర్మన్ గంప వెంకటేష్ వినతి



ఆమనగల్లు, మేజర్న్యూస్ (జూలై 10): కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయ భవనాన్ని ప్రారంభించాలని కోరుతూ బుధవారం ఆమనగల్లు పట్టణంలో నిర్వహించిన ప్రభుత్వాసుపత్రి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆమనగల్లు సింగిల్విండో చైర్మన్ గంప వెంకటేష్ విన తిపత్రం అందజేశారు. కడ్తాల్ మండల కేంద్రంలో గత ప్రభుత్వ హాయంలో 3కోట్ల50లక్షల రూపాయల నిధులతో నిర్మించిన కెజిబివి పాఠశాల భవనాన్ని వెంటనే ప్రారంభించేలా చూడాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ మాట్లాడుతూ కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల గతంలో అద్దె భవనంలో నిర్వహించబడేదని, ఆ భవన యజమాని ఇటీవల ఖాళీ చేయించడంతో కెజిబివికి అనుకూలమైన భవనం లేకపోవడం వలన విద్యార్థినీలు కొంతమంది కందుకూరు, ఆమనగల్లు కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్నట్లు ఎమ్మెల్యే దృష్టికితెచ్చారు. విద్యార్థినీల ఇబ్బందులు గుర్తించి వెంటనే కడ్తాల్ మండల కేంద్రంలో కెజిబివి భవనాన్ని ప్రారంభించాలని కోరారు.

## రిపేర్ చేస్తూ నాట్కో కంపెనీ బూమ్ లైట్ ఆపరేటర్ మృతి

★మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కంపెనీ సబ్ కాంట్రాక్టర్పై కేసు నమోదు



నందిగామ, మేజర్న్యూస్ (జూలై 10): నందిగామ మండల పరిధిలోని నాట్కో కంపెనీలో బూమ్ లైట్ అనే మిషన్ ఆయిల్ లీకేజీని రిపేర్ చేస్తుండగా జరిగిన ప్రమాదంలో గత రెండు నెలుగా మిషన్ ఆపరేటర్ అయిన కొత్తూర్ మండలం వెల్జర్ల గ్రామానికి చెందిన వీర్లపల్లి రవిచంద్రతో పాటు మల్లేష్ అనే మరో కార్మికుడు మహేష్ తీవ్ర గాయాలకు గురికాగా రవిచంద్రను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడని, అదే విధంగా మల్లేష్ స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు నందిగామ ఎస్.ఐ గోపాలకృష్ణ తెలిపారు. ఈ మేరకు తన కుమారుడి మృతికి నాట్కో కంపెనీ సబ్ కాంట్రాక్టర్ అర్బజ్ నిర్లక్ష్యమే కారణమని మృతుడి తల్లి వీర్లపల్లి సుశీల బుధవారం నందిగామ పి.ఎస్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సబ్ కాంట్రాక్టర్పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## పేద విద్యార్థులకు తోడ్పాటు అందించడం అభినందనీయం

–చేవెళ్ల మాజీ ఎంపీపీ మంగలి బాల్రాజ్



చేవెళ్ల, మేజర్న్యూస్ (జూలై 10) :పేద పిల్లల విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ చేయడం అభినందనీయమని చేవెళ్ల మాజీ ఎంపీపీ మంగలి బాల్రాజ్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలోని తక్షశిల పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన మంగలి శంకరయ్య,వెంకటేశ్ల ఆధ్వర్యంలో ఉచితంగా పాఠ్యపుస్తకాలను మాజీ ఎంపీపీ బాల్రాజ్ చేతుల మీదుగా పంపిణీ చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద విద్యార్థులకు తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పాఠశాలల విద్యార్థులకు శంకరయ్య, వెంకటేశ్లు తోచిన సహాయం అందించడం ఆదర్శనీయమన్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి వెంకటేష్ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాసిత్పాషా, సీనియర్ నాయకులు రాంచెంద్రయ్య, దండు నర్సింలు, నయీమ్, బాబా, యూసుప్, గోపాల్, తాజోద్దీన్, అజ్జు, మహేష్, మునీర్ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఖనిజాభివృద్ధి శాఖ చైర్మన్గా అనిల్ పద్మశాలి

శుభాకాంక్షలు తెలిపిన చేనేత విభాగం అధ్యక్షులు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 10):రాష్ట్ర ఖనిజాభివృద్ధి శాఖ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ పద్మశాలిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పద్మశాలి చేనేత విభాగం అధ్యక్షులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పద్మశాలి నేతన్నలకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మసన రవికుమార్, తెలంగాణ రాష్ట్ర నాయకులు బోగ జగదీష్, ఆల్లె పాండురంగ, బొడ్డు శివకుమార్, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు భద్రతనిద్దాం.. : చైర్మన్ కాంటేకార్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్న్యూస్(జూలై10): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి భవిష్యత్ తరాలకు భద్రతను ఇవ్వాలని చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని ఒకటో వార్డు హౌసింగ్ బోర్డుకాలనీలో 75వ వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి మొక్కలు నాటి పర్యావరణం కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోద యాదగిరిరెడ్డి, ఎరుకల శివకుమార్గౌడ్, బాకీ విలాస్ ,రాజమోని రాజుముదిరాజ్, కమీషనర్ వెంకట్రాం, అధికారులు నాయకులు సుధాకర్, శివయ్యగౌడ్ పాల్గొన్నారు.

## ఆమనగల్లు పి.ఎస్ను సందర్శించిన శంషాబాద్ డిసిపి రాజేష్





ఆమనగల్లు, మేజర్న్యూస్( జూలై 10): ఆమనగల్లు పోలీస్స్టేషన్ను బుధవారం శంషాబాద్ డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ బి. రాజేష్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్స్టేషన్ రికార్డులను పరిశీలించి క్రైమ్రేట్, నేరాల అధుపుకు చేపడుతున్న చర్యలను సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రమోద్కుమార్, ఎస్.ఐ వెంకటేష్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను కలియతిరిగి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఆమనగల్లు సి.ఐ ప్రమోద్కుమార్, ఎస్.ఐ వెంకటేష్, తలకొండపల్లి ఎస్.ఐ శ్రీకాంత్లతోపాటు ఏఎస్ఐలు యాదయ్య, బాల్రెడ్డి, హెడ్కానిస్టేబుల్, కానిస్టేబుళ్ళు ఉన్నారు.

## అత్మీయ వీడ్కోలు సమావేశంలో కనిపించని సందడి

**★ సమాచారంలేమితో హాజరుకాని మాజీ ఎంపీటీసీలు ,సర్పంచ్లు**

**★ పదవీకాలం అయిపోయిన 6నెలలకు మాకేందుకు వీడ్కోలు మాజీ సర్పంచ్లు**

మహేశ్వరం,మేజర్న్యూస్(జూలై10): ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకోని మహేశ్వరం మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం అత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్గా పదవి నిర్వహించిన మహేశ్వరం మాజీ జడ్పీటీసీ తీగల అనితారెడ్డి హాజరైయ్యారు. ఇట్టి అత్మీయ వీడ్కోలు సమావేశానికి అధిక సంఖ్యలో మాజీ ఎంపీటీసీలు , మాజీ సర్పంచ్లు గైర్హజరు కావడం గమర్హం. సమావేశానికి సమాచారంలేమి ఉన్నందున హాజరు కాలేదని పలువురు ప్రజాప్రతినిధులు అనుకున్నారు. రాజకీయ పరిణామాలు చోటుచేసుకోవడంతో బీఆర్ఎస్ ,బీజేపీ మాజీ ఎంపీటీసీలు , మాజీ సర్పంచ్లు హజరుకాలేదని పలువురు అనుకుం టున్నారు. సర్పంచ్ పదవీ కాలం పూర్తి అయి 6 నెలలు అయిపోందని ఇప్పుడు మాకేందు ఈ వీడ్కోలు అని పలువురు మాజీ సర్పంచ్లు చర్చించుకున్నాట్లు సమాచారం.

# ఐదేళ్లు ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించింది

● మాజీ ఎంపీపీ ప్రభాకర్



మాజీ ఎంపిపిని సన్మానిస్తున్న దృశ్యం

బంట్వారం, మేజర్‌న్యూస్ (జులై 10): ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం మాకు లభించినందుకు చాలా సంతోషంగా ఉందని, రాజకీయ నాయకులకు పదవులు శాశ్వతం కాదని తాత్కాలికమేనని బంట్వారం మాజీ ఎంపిపి ప్రభాకర్ అన్నారు. పదవి కాలం పూర్తయిన సందర్భంగా బుధవారం పిఎసిఎస్ సమావేశ మందిరంలో మండల అధ్యక్షులు వెంకటేశం ఆధ్వర్యంలో పాలకవర్గానికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ... ప్రజలకు ఐదేళ్లపాటు సేవ చేసుకునే భాగ్యం మాకు ప్రజలు కల్పించడంతో వారికి సేవ చేసుకునే భాగ్యం కలిగిందని అందులో చాలా సంతోషం వేసిందని గుర్తు చేశారు. రాజకీయ నాయకులు నిత్యం ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజలకు సేవ చేసుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. 5 ఏళ్లపాటు ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజల సమస్యలు తీర్చడంలో మాకు ఎంతో సంతోషం వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు రత్నారెడ్డి, సూపరింటెండెంట్ సుశీల్ కుమార్ షిండే, ఏపీవో సుధాకర్, పిఎసిఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు రొంపల్లి ఎంపిటిసి శ్రీకాంత్ రెడ్డి. పిఎస్ఎస్ డైరెక్టర్ రాధాకృష్ణ గౌడ్ మొగులయ్య, శ్పురుషోత్తం రెడ్డి, ప్రశాంతి శరణ్ రెడ్డి, లావణ్య శ్రీనివాస్, పద్మా వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ సెక్రటరీ హరీశ్వర్ రెడ్డి, యాదగిరి, తౌఫిక్, గ్రామ పంచాయతీ సెక్రెటరీలు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఫ్లెక్సీలో మాజీ జెడ్పిటిసి సంతోష రాజు ఫోటో మిస్..!**

ఈ వీడ్కోలు సమావేశంలో మాజీ జెడ్పిటిసి సంతోష రాజు ఫోటో కనిపించకపోవడంతో పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా ప్రజా ప్రతినిధులను ఇలా అవమానించడం నీచమైన చర్య అంటూ విమర్శిస్తున్నారు. ఉద్దేశ పూర్వకంగానే తమ ఫోటోను పెట్టలేదని ఆమె ఆవేధన వ్యక్తం చేశారు.



ఫ్లెక్సీలో మాజీ జెడ్పిటిసి ఫోటో మిస్.

# నిద్రోతున్న నిఘా వ్యవస్థ....అడ్డదారిలో రేషన్ బియ్యం

● పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం....మామూళ్ల మత్తులో నిఘా వ్యవస్థ ● రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కన్నెత్తి చూడని విజిలెన్స్ శాఖ ● నిఘా లోపం నియంత్రణ శాపం ● రేషన్ బియ్యం వ్యాపారంతో కోట్లకు పడగలెత్తిన వ్యాపారులు



బ్లాక్ మార్కెట్‌లో రేషన్ బియ్యం.

కుల్కచర్ల,మేజర్‌న్యూస్(జూలై10):నిఘా వ్యవస్థ నిర్లక్ష్యం విజిలెన్స్ శాఖ నిఘా లోపంతో నిరు పేదలకు అందవలసిన రేషన్ బియ్యం అడ్డదారిలో బహిరంగంగా మార్కెట్లో విరివిగా లభిస్తున్నాయి. నిరుపేదలకు అందవలసిన రేషన్ బియ్యం నల్లబజారుకు తరలిపోతున్నాయి.నిఘా వ్యవస్థ నిర్లక్ష్యంతో అక్రమ రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది. మండల వ్యాప్తంగా కొంతమంది వ్యాపారులు తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు.మండల కేంద్రం లో బహిరంగంగా ప్రజలవద్ద నుండి,రేషన్ డీలర్ల వద్ద వ్యాపారస్తులు బియ్యాన్ని కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. నిఘా పెట్టవలసిన అధికార యంత్రాంగం వ్యాపారస్తులతో కుమ్మక్క కావడంతో డీలర్ అధికారులు వ్యాపారస్తులు సిండికేట్ గా మారి అక్రమ రేషన్ బియ్యం వ్యాపారాన్ని దర్జాగా కొనసాగిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన పోలీసులకు సమాచారం ఇచ్చిన స్పందిస్తలేరని యువజన సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. వ్యాపారుల దుకాణంలో అక్రమంగా నిలువ ఉంచిన బియ్యాన్ని తమ పరిధిలోకి రాదని పోలీసు శాఖ వారు పేర్కొంటున్నారు. రెవిన్యూ శాఖ వారు సిబ్బందిలేక కార్యాలయ పనులు పూర్తి చేయలేకపోతున్నామని బాధపడుతున్నారు. అడ్డుకోవలసిన అధికార యంత్రాంగం విజిలెన్స్ శాఖ పట్టించుకోకపోవడంతో దర్జాగా,ఆటోలు బొలెరో, డీసీఎంలు,ట్యాలీ ఆటోలలో రేషన్ బియ్యం తరలిపోతున్నాయి. ఉన్నత అధికారులు అక్రమ రేషన్ బియ్యం రవాణా విక్రయాలపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు పేర్కొంటున్నారు.

# కలెక్టరేట్‌లో... జాతీయ చేపల రైతు దినోత్సవం


● పాల్గొన్న జిల్లా మత్స్య శాఖ అధికారిణి పూర్ణిమ సింఘ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( జులై 10): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో బుధవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ మత్స్య కృషీవలుల(చేపల రైతు దినోత్సవం) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జూలై 10న డాక్టర్. హీరాలాల్ చౌదరి,ఆయన సహ చరుడు డాక్టర్. కె. హెచ్.అలీ కున్హి చేసిన కృషిని గౌరవించడానికి, జ్ఞాపకార్థం ఈ జాతీయ మత్స్య కృషీవల (జాతీయ చేపల రైతు దినోత్సవం) దినోత్సవాన్ని నిర్వహిస్తారు. బ్రీడింగ్ ద్వారా చేపల ఉత్పత్తిని అధికం చేసే కృషికి గాను ఈ సందర్భంగా సెమినార్లు, వర్క్ షాప్ లు, ఎగ్జిబిషన్లు, ఇంటర్ ఆక్టివ్ సెషన్లు నిర్వహించి, విజ్ఞాన వ్యాప్తి చేస్తారు. అందులో భాగంగానే, భారత ప్రభుత్వం పిఎం ఎంఎస్వై పథకాన్ని తీసుకు వచ్చింది. ఇది ఐదు సంవత్సరాలు అమలులో ఉంటుంది. దీని ద్వారా దేశ వ్యాప్తంగా 55 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. అదేవిధంగా 22 ఎంఎంటి చేపల ఉత్పత్తి లక్ష్యంగా అమలు చేస్తుంది

# మత్స్య కార్మికులను ప్రభుత్వం అన్ని రంగాలుగా ఆదుకోవాలి

● జిల్లా మత్స్య కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు పి శ్రీధర్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జులై 10): మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు పి శ్రీధర్ ప్రభుత్వాన్ని సూచించారు. బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ఆధ్వర్యంలో మోమిన్ పేట నంది వాగు ప్రాజెక్ట్ ఆవరణలో జాతీయ మత్స్య కారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మత్స్య చేపల పెంపకం కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ మత్స్య రైతుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలోని మత్స్య కార్మికులు వెనుకబడి ఉన్నారని వారందరినీ ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలో మత్స్య కార్మికులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం సౌజన్య, ఉపాధ్యక్షులు అన్యం నరసింహులు, డైరెక్టర్లు బోయిని రాజు, బంటు పెంటయ్య, మత్స్యశాఖ అధికారులు మణిందర్, మహేష్, ప్రశాంత్, రంజిత్, హనుమంతు, నర్సింలు, మత్స్యకారులు, అంబదాస్, అంజన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీల్లో మొక్కల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలి

●డిఎల్‌పిఓ శంకర్ నాయక్

●నర్సరీ లను పరిశీలించిన డిఎల్‌పిఓ శంకర్ నాయక్



బషీరాబాద్,మేజర్‌న్యూస్ (జులై 10):నర్సరీల్లో మొక్కల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని డిఎల్‌పిఓ శంకర్ నాయక్ తెలిపారు.మండల కేంద్రంలోని కొర్విచేడ్ గ్రామపంచాయతీ పరిధిలో గల హరితహార నర్సరీని బుధవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....హరితహారం మొక్కలు హరితహారం లక్ష్యాన్ని అనుగుణంగా మొక్కలు ఉండాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. నర్సరీలో మొక్కలు సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని, నర్సరీలో పెరుగుతున్న పిచ్చి మొక్కలన్నింటినీ తొలగించి మొక్కల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మొక్కలను సంరక్షించే అవి మనల్ని రక్షిస్తాయని తెలిపారు.హరితహారం లక్ష్యాన్ని అనుగుణంగా మొక్కలు నాటాలని ప్రతి ఇంటికి ఆరు మొక్కలు చొప్పున పంపిణీ చేసి వాటిని సంరక్షించే విధంగా చూడాలని సూచించారు. మొక్కలు పెంచడం వలన అవి చెడువాయును ఆకర్షించి స్వచ్ఛమైన ఆక్సిజన్ ను విడుదల చేస్తాయని తెలిపారు. అందువలన ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేష్, కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలంటూ తహసిల్దార్‌కు వినతి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 10):ఆశ కార్యకర్తలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులుగా గుర్తించి వారికి అందాల్సిన గౌరవ వేతనాలు, ఉద్యోగ భద్రత అంశాల పట్ల దృష్టికి సారించాలని కుల్కచర్ల మండల ఆశ కార్యకర్యలు కోరారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మురళీధర్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆశ కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి వారికి కనీస వేతనాన్ని 26వేల రూపాయలుగా నిర్ణయించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందించే పీఎఫ్, ఈఎస్ఐ, తదితర చట్టబద్ద సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తలకు పే కమిషన్ను ఎర్పాటు చేయాలని, వైద్య సిబ్బందికి కల్పిస్తున్న సౌకర్యాలను ఆశ కార్యకర్తలకు వర్తింపజేయాలని పెర్కొన్నారు. పనిని బట్టి ఆశాలకు జీతాలను చెల్లించడం వెట్టిచేయిండమేనని ఆవేధన వ్యక్తం చేశారు. ఇబ్బందికర సమయంలో ప్రజలకు తోడునీడగా నిలిచిన ఆశాలతో వెట్టి చేయించడం సరైందికాదని వారు ఆవేధన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన తహసీల్దార్ మురళీధర్ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకవెళ్తామని ఆశాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు సుజాత, నర్సమ్మ, రాధిక, స్వరూప, జంగమ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ట్రైకార్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన తేజావత్ బెల్లయ్య నాయక్‌కు శుభాకాంక్షలు



తేజవాత్ బెల్లయ్య నాయక్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నా రెడ్యా నాయక్, సుమన్, డిఎస్ నాయక్‌లు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 10) : తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక సహకార సంస్థ లిమిటెడ్ (ట్రైకార్) చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తేజావత్ బెల్లయ్య నాయక్‌ను బుధవారం పోచారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, బోడుప్పల్ కార్పోరేటర్ భూక్య సుమన్, మేడ్చల్ ఎఐబిఎస్ఎస్ ట్రెజరర్ డిఎస్ నాయక్‌లు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సంక్షేమం కొరకే పని చేస్తా

- మల్కాజిగిరి పార్లమెంట్ ప్రజలకు కృతజ్ఞతలు
- మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్



షామిర్ పేట, మేజర్ న్యూస్(జులై,10):మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ కృతజ్ఞత సభలో ఎంపీ ఈటెల రాజేందర్ ఓటు వేసి గెలిపించిన ప్రతి కార్యకర్తకు,నాయకులకు ప్రజలకు ఎంతో రుణపడి ఉంటానని కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.బుధవారం మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి ఆత్మీయ సమ్మేళన కృతజ్ఞత సమావేశం తూముకుంటా మున్సిపల్ లోని ఎస్ ఎన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ లో నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ...**

మల్కాజిగిరి ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఎన్నికలలో ఓట్లు వేశారని ఈ పార్లమెంట్ ఎన్నికలలో నిరూపించారు.ధర్మాన్ని కాపాడే సత్తా ప్రజలకు మాత్రమే ఉంటుందని,భారతదేశం మొత్తంలో బిజెపి ఓట్లు భారీగా



పెంచుకున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఈ విజయం బీజేపీ కార్యకర్తలకే అంకితం అని అన్నారు.మల్కాజిగిరి 15 అసెంబ్లీ నియోజకవర్గానికి సమానంగా చెప్పవచ్చు. తెలంగాణను 4 భాగాలుగా విభజిస్తే, అందులో సెంట్రల్ తెలంగాణలో 45 శాతం ఓట్లు సాధించింది బీజేపీ పార్టీనే. కాంగ్రెస్ సాధించింది 21 శాతం మాత్రమే. అందుకే రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అధికారంలోకి వచ్చేది బీజేపీ పార్టీనే అని ఘంటాపథంగా చెప్తున్నాను. కేసులు పెట్టి, జైలు పాలు చేసినా బీజేపీ నాయకులు, కార్యకర్తలు బాగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో, డబ్బుతో బీజేపీకి రావలసిన అధికారాన్ని కాంగ్రెస్ గుంజుకుంది. దేశభద్రత, సమగ్రత కోసం బీజేపీ పార్టీకి, నరేంద్రమోదీకి మాత్రమే ఉందని ప్రజలు భావించి, పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు వేశారు. అతి తక్కువ సమయంలోనే ప్రజల్లో నమ్మకం కోల్పోయిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు.సోషల్ మీడియాలో, పేపర్లలో, టీవీలలో ప్రజలను మభ్యపెట్టేలా ప్రచారాలు చేస్తున్నారు. కానీ ప్రజలను మోసం చేయలేరు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే ప్రతీ సంవత్సరం రూ.2 లక్షల కోట్లు అవుతుంది. రేవంత్ రెడ్డి ఇప్పుడు రూ.10 వేల కోట్లు తేవచ్చు గాక, కానీ ప్రతీ సంవత్సరం ఈ హామీలను ఎట్టి పరిస్థితిలో అమలు చేయలేరు. మహిళలకు పెన్షన్లకు రూ.2,500 ఇస్తానని చెప్పి, ఇంతవరకూ ఇవ్వలేదు. రుణమాఫీ చేస్తానని ఆఖరుకు దేవునిపై ప్రమాణం చేశాడు రేవంత్ రెడ్డి,ఈ ఒక్కసారికి మాఫీ



చేయడానికి ఖజానా ఖాళీ చేస్తున్నాడని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో ఉద్యోగాలు రావని ప్రచారం చేసి, కాంగ్రెస్ వల్లనే ఉద్యోగాలు వస్తాయని మభ్యపెట్టాడు. కానీ ఇప్పుడు ఒక్క ఉద్యోగం కూడా తేలేదు. నిరుద్యోగులు, వారి కుటుంబాలు అందరూ బాధలు పడుతున్నారు. భారతీయ జనతా పార్టీ, యువమోర్చా మీకు అండగా ఉంటుందని హామీ ఇస్తున్నాను.నిరుద్యోగులు కేవలం ఒక నెల సమయం మాత్రమే అడుగుతున్నారు వారు చదువుకుని ప్రిపేర్ అవడానికి మాత్రమే. కానీ రేవంత్ రెడ్డి సమయం ఇవ్వకుండా వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. మూడవసారి మోదీ పూర్తి మెజారిటీతో గెలవలేదని ప్రతిపక్షాలు హేళన చేస్తున్నాయి. కానీ భారతీయ జనతా పార్టీ, మోదీ ప్రభంజనం ఏమాత్రం తగ్గలేదు. ప్రపంచవ్యాప్తంగా నేతలు ప్రధాని మోదీని చూసి ఈర్ష్యపడుతున్నారు. యుద్ధం జరిగే దేశాలకు వెళ్లి, శాంతి గురించి మాట్లాడే ధైర్యశాలి మోదీ. మూడవసారి వరుసగా ప్రధాని కావడం అంటే మామూలు విషయం కాదు. దేశంలో నెహ్రూ తర్వాత ఎవ్వరూ కాలేదు. దేశంలో పార్టీలన్నీ కలిపి కూడా బీజేపీ పార్టీ అంత పార్లమెంట్ సీట్లు రాలేదు. 240 సీట్లు ఎవ్వరికీ రాలేదు. కాంగ్రెస్ పాలనలో ఎప్పుడూ సంకీర్ణ రాజకీయాలే ఉండేవి. నేను ఎన్నికల ప్రచారంలో బీజేపీ పార్టీ ఎంత శక్తివంతమయ్యిందో గమనించాను. ఎర్రటి ఎండలో కూడా కార్యకర్తలు, మహిళలు బీజేపీ కోసం ప్రచారం చేశారు. ఈ విజయాన్ని చూసి గర్వపడడం లేదు. పజలకు ఎక్కడ లాభం జరుగుతుందో అది కేంద్రం నుండి, రాష్ట్రం నుండి సాధించి తీరుతాను. ఈ ప్రొటోకాల్స్ ఈ రోజు ఉంటాయి, రేపు పోతాయి. ఎలాంటి ఎన్నికలు వచ్చినా బీజేపీ విజయం సాధించే దిశగా ప్రచారాలు చేయాలి. జిల్లా పరిషత్, పంచాయితీ, కార్పొరేషన్ ఎన్నికలు అన్నింటిలో విజయం సాధించినప్పుడే పార్టీ సంపూర్ణ విజయం సాధిస్తుంది. అందుకే ప్రతీ ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకోవాలని,నాయకుడు వేరు వేరు గ్రూపులు ఏర్పాటు చేయవద్దు, కేవలం మనందరం బీజేపీ పార్టీకి చెందిన వాళ్లం మాత్రమే, మనందరికీ నాయకుడు బీజేపీ పార్టీ మాత్రమేనని, సమూహంగా, ఐకమత్యంతో ఉన్నప్పుడు మాత్రమే విజయాలు సాధించగలం అని అన్నారు.ప్రజాగర్భంలో పుట్టిన బీజేపీ పార్టీపై ఇష్టాన్ని పెంచుకొని గెలుపు తీరానికి చేర్చవలసిన బాధ్యత ప్రతీ కార్యకర్త మీదా ఉంది అని బీజేపీ కార్యకర్తలలు ఈటెల హిత బోధ చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ లోని రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల, మున్సిపాల్టీల, కార్పొరేషన్ల నాయకులు, భూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రానున్న బోనాల పండుగ సందర్భంగా పలు డివిజన్లో రోడ్లను పరిశీలించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్ (జులై 10): బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని రానున్న బోనాల పండుగ సందర్భంగా పలు డివిజన్లలో రోడ్లను పరిశీలించిన మేయర్ పారిజాత రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నున్న పలు డివిజన్లలో బుధవారం కార్పొరేషన్ మేయర్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు కలిసి రానున్న బోనాల పండుగ సందర్భంగా రోడ్లను పర్యవేక్షించారు. రానున్న బోనాల పండుగ దృష్టిలో పెట్టుకొని ముంద స్తుగా చేపట్టవలసిన మరమ్మత్తుల కోసం ఈదమ్మ, ఎల్లమ్మ దేవాలయాలను, రోడ్లను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి త్వరగతిను పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా నాదర్గుల్లోనీ 27వ డివిజన్లో బీట్ రోడ్డు ప్యాచ్ వర్క్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలం చారి, ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, జీ.ఇంద్రసేన, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ బిక్కు నాయక్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, కాలనీ వాసులు ఎల్ మనోహర్, గిరి ముదిరాజ్, భాను ప్రసాద్, శ్రీకాంత్, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మత్స్యకార దినోత్సవం వేల

## మేడ్చల్ జిల్లా మత్స్యకార చైర్మన్‌కి ఘన సన్మానం

- మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ మన్నె రాజు ముదిరాజ్



ఘట్కేసర్ మేజర్ న్యూస్(జూలై,10):జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఘట్కేసర్ ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు బర్ల రాధక్రిష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఘట్కేసర్ మున్సిపాలిటీలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు సన్మాన కార్యమానికి మేడ్చల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ మన్నె రాజు ముదిరాజ్,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్లు ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్, మేడబోయిన వెంకటేష్ ముదిరాజులను ఘట్కేసర్, ఎదులాబాద్ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు మత్స్య పారిశ్రామిక సంఘాల్లో సభ్యత్వాలు కల్పించాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమం కోసం మరిన్ని మెరుగైన పథకాలు తీసుకురావాలని తమరి ద్వారా వేడుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎదులాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చిర్ర బాలరత్నం ముదిరాజ్,ఘట్కేసర్ మండల్ ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు వెంకట్ నారాయణ,ఘట్కేసర్ ముదిరాజ్ సంగం జనరల్ సెక్రెటరీ రెడ్డబోయిన శ్రీశైలం ,క్యాషియర్ బర్ల ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ మేడబోయిన శంకర్, జాయింట్ సెక్రటరీ మన్నె ఐలయ్య, కోట్ల రాజు, గండయ్య,మాజీ అధ్యక్షులు, బర్ల హరిశంకర్,మేడబోయిన నరేష్ ,ఎదులాబాద్ ముదిరాజ్ సంఘం జెనరల్ సెక్రటరీ కందుల రామక్రిష్ణ, ఉపాధ్యక్షులు పూల నాగులు,కందుల పాండు, క్యాషియర్ ఉదారి మహేష్,ఆర్గనైసింగ్ సెక్రటరీలు ఈగల మల్లేష్, జవాజి లింగం,కార్యవర్గ సభ్యులు నర్ర బాలయ్య, శ్రీరామ్ శ్రీరామలు,సంఘం నాయకులు బస్వయ్య,బుజ్జిరాజు, తదితర ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 10) : శ్రీ పెద్దమ్మ తల్లి ఆలం వద్ద ఘనంగా అన్నదానం చేపట్టారు. బుధవారం శామీర్‌పేట మండలం తూముకుంట మున్సిపల్ ఉప్పర్ పల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పరపల్లి కి చెందిన కుంట మహేష్, పూజిత దంపతుల కూతురు జశ్విత జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు కుంట నరసింహ, బుచ్చమ్మ దంపతులు, కుంట వెంకటేష్ , కీర్తన దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## అక్రమంగా తరలిస్తున్న గుట్కా పొగాకు పట్టివేత



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జులై 10): మండలంలోని చంద్రకల్ చెక్ పోస్ట్ దగ్గర ఎస్ఐ రవి గౌడ్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా దౌల్తాబాద్ గ్రామానికి చెందిన దోరేపల్లి హరీష్ గౌడ్ తండ్రి వెంకటయ్య గౌడ్ మరియు నీలి వెంకటయ్య తండ్రి నారాయణ అనే ఇద్దరు వ్యక్తుల వద్ద రూ. 24150 విలువ గల తెలంగాణలో నిషేధించబడిన పొగాకు ఉత్పత్తులను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో తక్కువ ధరకు కొనుక్కొని వాటిని ఎక్కువ ధరకు అమ్ముకోవడానికి వారి మోటార్ సైకిల్ లపై తీసుకొని అక్రమంగా తరలిస్తుండగా అట్టి పొగాకు ఉత్పత్తులను స్వాదీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**● రోగులకు సరైన వైద్యం అందించాలి ● నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు ● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి**

తాండూరు మేజర్ న్యూస్ (జులై 10)ః తాండూరు పట్టణంలోని జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం నాడు సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను తిరిగి రోగులతో మాట్లాడారు.ఆసుపత్రికి లోని ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియా తో మాట్లాడుతూ ఇక్కడ ఉన్న జిల్లా స్థాయి ఆసుపత్రికి తాండూరు ప్రాంతం తోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పక్కలోనే ఉన్న కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా రోగులు వస్తుంటారని ఆయన తెలిపారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు డాక్టర్ లు తగిన చర్యలు తీసుకోవాలని వెల్లడించారు.ఈ ప్రజా పాలనలో ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించవలసిన అవసరం ఉన్నదని ఆయన వెల్లడించారు. ఆసుపత్రి చుట్టూ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థానీగా ఉన్నదని పలువురు ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేయడంతో తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్ విక్రమ్ సింహారెడ్డిని ఆదేశించారు. ఆసుపత్రికి అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ అవసరం అని సిబ్బంది తెలపడంతో పక్కలనే ఉన్న జిల్లా లైబ్రరీ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్ ముందుకు వచ్చి తాను అంబులెన్స్ డొనేట్ చేస్తానని


ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

తెలిపారు. అందుకుగాను పలువురు మురళీకృష్ణ గౌడ్ ను అభినందించారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి,చైర్ పర్సన్ స్వప్న,కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలు:డాక్టర్ సంపత్ కుమార్,మురళీకృష్ణ గౌడ్,ధారసింగ్,అబీబ్ లాలా తోపాటు పలువురు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కమిటి ఏర్పాటు

కీసర,మేజర్‌న్యూస్ఃప్రభుత్వ పాఠశాల్లో విధ్యార్థుల సంఖ్య పెంచేందుకు కీసర మండల అధికారులు బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాఠశాల్లో విధ్యాభ్యాసం, సౌకర్యాలు వంటి అంశాలపై విధ్యార్తుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఏంతైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈమేరకు కీసర మండల పరిషత్ కార్యాలయంలో మండల విధ్యాధికారి శశీధర్ అధ్యక్షతన బడిబాట కమిటి ఏర్పాటు సమావేశం జరిగింది. ఎంపిడివో, తహశీల్దార్, ఎస్‌హెచ్‌వో కీసర, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, క్లష్టర్ రీసోర్స్ పర్సన్‌లతో సోమవారం ఎంఈవో బడాబాట కమిటిని ఏర్పాటు చేశారు. మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం సైతం ఏర్పాటు చేసి బడిబాటపై అవగాహన కల్పించారు.

## నేవీ పోలీసు ఉద్యోగానికి ఎంపిక కావడం హర్షణీయం

**● నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్**



నేవీ పోలీసు ఉద్యోగానికి ఎంపికైన అభితేజ గౌడ్‌ను సన్మానిస్తున్న నవీన ఆదర్శ పాఠశాల యాజమాన్యం

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 10 ): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థి నేవీ పోలీసు ఉద్యోగానికి ఎంపిక కావడం హర్షణీయమని పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష అన్నారు. కొడంగల్ మండల పరిధిలోని టేకుల్‌కోడ్ గ్రామానికి చెందిన అభితేజగౌడ్ నేవీ పోలీసు ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో అభితేజ గౌడ్‌తో పాటు తల్లిదండ్రులను వారు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17 సంవత్సరాల వయసులోనే ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన అభితేజ గౌడ్‌ను తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్, మహేందర్, శకుంతల, సంగీత, మీరాజ్‌బేగం, సనాబేగం, గౌసియా బేగం, ఫాతీమా నాజియా, అరుణ జ్యోతి, అరుణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ పథకంతో నిరుపేదలందరికీ కార్పొరేట్ వైద్యం

**● మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్**


చెక్కును అందజేస్తున్న దృశ్యం

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జులై 10)ః ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంతో నిరుపేద ప్రజలందరూ కార్పొరేట్ వైద్యం అందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మోమిన్ పేట మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 5 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా ఆరోగ్యశ్రీ మహిళలకు ఉచిత ప్రయాణం 500 కే వంట గ్యాస్ గృహలక్ష్మి రైతు రుణమాఫీ ఆగస్టు నెల నుండి ప్రారంభమవు తాయని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చి తీరుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలందరికీ గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు బొగ్గ ద్ పటేల్ జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి, సురేందర్, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ గౌడ్, బాల్ రెడ్డి, గాండ్ల శ్రీనివాస్ గౌడ్, ఎజాజ్ పా ష ,సిద్ధూ బాబా ,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సమాజానికి దిక్సూచి లాంటిది ఉపాధ్యాయుల పాత్ర

**– పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 10) : సమాజనికి దిక్సూచి లాంటిది ఉపాధ్యాయుల పాత్ర అని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి పదవి విరమణ సందర్భంగా ఎస్‌బిఆర్ గార్డెన్‌లో బుధవారం జరిగిన ఆత్మీయ అభినందన సభలో చైర్మన్ కొండల్ రెడ్డి పాల్గొని విజయలక్ష్మి కి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వృత్తులకన్న ఉపాధ్యాయ వృతి ఎంతో ఉత్తమమని అన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో ఉత్తములుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయు లేనని తెలిపారు. పాఠశాల అభ్యునతికి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో విజయలక్ష్మి చేసిన కృషి అభినందనీయమని కొనియా డారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు బాలగోని


ఉపాధ్యాయురాలకు జ్ఞాపికను బహుకరిస్తున్న పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

చిన్న నర్సింహా గౌడ్, గాంధారి లక్ష్మి నారాయణ, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటీ బాల్ రెడ్డి, నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మెట్టు నర్సింహా రెడ్డి, ఉపాధ్యాయులు స్వరూప రాణి, కవిత, రాందాస్, అనురాధ, బాషయ్య, భవాని, అమరేశ్వరి, పలువురు నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేషన్ చైర్మన్‌గా గురునాథ్‌రెడ్డి నియామకం హర్షణీయం

**● కొడంగల్‌లో సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 10) : కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఆర్ .గురునాథ్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించడం హర్షణీయమని ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో కార్పోరేషన్ చైర్మన్‌గా గురునాథ్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయడంతో కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకుడు, ఐదు పర్యాయాలు కొడంగల్ ఎమ్మెల్యేగా కొనసాగిన గురునాథ్‌రెడ్డికి సముచిత స్థానం కల్పించడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్‌ఎం. గౌసన్, ఆసిఫ్‌ఖాన్, సయ్యద్ మునీర్, టి.సాయిలు, సయ్యద్ అంజద్, బాల్‌రాజ్, శ్రీకాంత్, షాకీర్, మల్లేశ్, డాక్యానాయక్, దత్తునాయక్, మొగులయ్య, ఆశ్వాఖ్, ఖాలేద్, ఎండీ.రహీం, ఎండీ.నజీర్, అహ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# బడెంపల్లి కొండయి పల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**● పరిగి డిపో మేనేజర్‌కు వినతి పత్రం**

**● బడెంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్.**


డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (జులై 10)ః దోమ బడంపల్లి కొండయి పల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో స్కూల్ మరియు కాలేజీకి వెళ్లే విద్యార్థులు, మండల కేంద్రానికి వెళ్లే ఇబ్బందులు తప్పడం లేదని బడెంపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ అన్నారు. చదువులకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పరిగి డిపో మేనేజర్ కు నరేష్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా ప్రజలతోపాటు విద్యార్థులకు కూడా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గురునాథ్‌రెడ్డి


రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ఆర్.గురునాథ్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 10): రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం హైదరాబాద్‌లో ప్రమాణస్వీకారంతో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. సీనియర్ నాయకుడిగా, ఐదు పర్యాయాలు కొడంగల్ ఎమ్మెల్యేగా కొనసాగి సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన గురునాథ్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించడంతో ఆయన అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, రావుల్‌పల్లి మాజీ సర్పంచ్ రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ విగ్రహ ఊరేగింపు -నేడు పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 10) :చేవెళ్ల పట్టణ కేంద్రంలోని చంద్రారెడ్డినగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దేవాలయం నుంచి వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, డప్పుల దరువుల ఆటపాటలతో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. నేడు అమ్మవారి విగ్రహాన్ని పుణ్యావాచణం, అభిషేకం, కార్యక్రమాలతో ప్రాణఃప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు దేవర వెంకట్‌రెడ్డి తెలిపారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో వచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు దేవర కృష్ణారెడ్డి, కుమార్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి శెట్టిపల్లి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్( జూలై 10):ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి పెంటయ్య గతకొంత కాలంగా అనారోగ్యం బారినపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 3న మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న శెట్టిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం బుధవారం స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం మృతుడి భార్య శెట్టిపల్లి వెంకటమ్మకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి భరోసానిచ్చారు. ఆర్థిక సహాయం అందజేత సమయంలో మాజీ సర్పంచ్ వెంట స్థానిక నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## వనమహోత్సవానికి ఎమ్మెల్యే కసిరెడ్డిని ఆహ్వానించిన ఎంపిడిఓ





ఆమనగల్లు, మేజర్‌న్యూస్( జూలై 10):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరుకావాలని బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి కలిసి విన్నపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వనమహోత్సవ విజయవంతానికి తమ మండలానికి సమయం కేటాయించాలని ఆమె ఎమ్మెల్యేను కోరినట్లు చెప్పారు. అనంతరం ఆమనగల్లు మండలంలో వనమహోత్సవంలో మొక్కలను ఏవిధంగా నాటి సంరక్షించాలన్న విషయంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం అటవిశాఖ డిప్యూటి రేంజర్ దేవేందర్‌నాయక్ మండల పరిషత్, ఉపాధిహామి ఉద్యోగులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ బీట్ ఆఫీసర్ ఆర్.రాఘవేంద్ర, ఏపిఓ మాధవరెడ్డి, వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు, ఉపాధిహామి క్షేత్రసహాయకులు, మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేట్లో నూతన సి ఐ, ఎస్ఐ లకు సన్మానం



బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 10): మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సి ఐ ఎస్ఐ లుకు ఘన సన్మానం. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దాసరిబాబు తో పాటు పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సిఐ నాగరాజుకు ఎస్ ఐ లకు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ మల్లికార్జున్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దాసరి అరవింద్, దినేష్, అఖిల్ ,తదితరులు పాల్గొన్నారు.

## బహదూరగూడ రైతులకు పట్టాదార్ పాసు పుస్తకాలు ఇవ్వాలి





శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 10) : శంషాబాద్ మండల పరిధిలోని బహాదూర్‌గూడ గ్రామ రైతుల చిరకాల కోరిక తమ భూములకు పట్టాదార్ పాసుపుస్తకాలు ఇవ్వలని శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, సీనియర్ నాయకులు నీరటి రాజులు అన్నారు. శంషాబాద్ తహసీల్దార్ బహాదూరగూడ భూములో ప్రభూత్వ భూమని బోర్డులు ఏర్పాటు చేయడంతో ఆగ్రామ రైతు ఎమ్మార్వో కార్యలయంలో ఎమ్మార్వోతో మాట్లాడదామని మ్మార్వో కార్యాలయంకు రైతులందరు వచ్చారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, సీనియర్ నాయకులు నీరటి రాజులు రైతుల తరఫున ఎమ్మార్వోతో మాట్లాడారు. బహహార్‌గూడ భూములు ఎన్నో ఏళ్లుగా ఎక్కడి రైతులు సాగు చేసుకుంటున్నారు. గతంలో వారికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తామని అధికారులు సైతం చెప్పారు. ఇప్పుడు ప్రభూత్వ భూమని అంటే రైతులు ఎమైపోవాలని వారు ఈ సందర్భంగా అన్నారు. ఎట్టి పరిస్తితిలో బహాదూర్‌గూడ రైతుల భూములకు పట్టా పుస్తకాలు ఇవ్వాలని దీకోసం రైతులతో కలిసి ముక్యమంత్రిని, రేవెన్యూ శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పిస్తామని చెక్కల ఎల్లయ్య, నీరటి రాజులు అన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల - ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 10) : కార్మిక డిమాండ్ డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు ఏ ఎల్ఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని వినతి పత్రం అందచేశారు. అంగన్వాడీ వర్కర్లు శంషాబాద్ మండల కేంద్రంలో తమ డిమాండ్లను పరిష్కరించాలని ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కురుమయ్య, జిల్లా కార్యదర్శి రాంమోమన్, సీఐటీయు జిల్లా సభ్యులు నీరటి మల్లేష్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొని వారు మాట్లాడుతు... భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభూత్వానికి డిమాండ్ చేశారు. 1979 అంతరాష్ట్ర వలస కార్మిక, 1996 భవన ఇతర నిర్మాణ కార్మిక చ ట్టాలను రక్షించించి వారికి కనీసం 10 వేల రూపాయల పెన్షన్ ఇవాలని అన్నారు. ఆశా వర్కల సంఘం అధ్యక్షులు సునీత ఈసందర్భంగా మాట్లాడుతు... ఆశా వర్కర్లకు కనీసం 26 వేల జీతం ఇవ్వాలి వారికి ఉధ్యోగ భద్రత కల్పించాలి, టైం టేబుల్ ప్రకారం పని కల్పించాలి, ఆశా వర్కర్ల సమస్యలు పరిసకరాంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## సమాజసేవే అబిమతంగా పనిచేద్దాం - కొందుర్గు జర్నలిస్టు సంఘ అధ్యక్షులు ఎండి వహీద్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 10) : ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా నిలుస్తున్న జర్నలిస్టులు సమాజసేవే అభిమతంగా పని చేయాలని కొందుర్గు జర్నలిస్టుల సంఘం నూతర అధ్యక్షులు ఎండి వహీద్ కొరారు. ఈ సందర్భంగా బుదవారం మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వహిద్, ప్రదాన కార్యదర్శిగా పంబల్ల వెంకటయ్య, కోశాధికారి శేఖర్, ఉపాధ్యక్షులుగా శంకర్ జిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను తోటి జర్నలిస్టులు సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ బృందం మాట్లాడుతూ... సమాజ సేవలో జర్నలిస్టులుగా మనమెంతో కృషి చేస్తున్నామని ఈ పోరాటాన్ని అనునిత్యం కొనసాగించాలని అన్నారు. అంతె కాకుండా జర్నలిస్టుల సంక్షేమం కోసం ఐక్యమత్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం నుంచి రావాల్సిన స్థలాల కోసం నిరంతనం పోరాడాల్సిన అవసనం ఉందని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఎల్లప్పుడు వారదిగా నిలుస్తున్న ఈ వృత్తి ఎంతో పవిత్రమైనదిగా బావిస్తున్నట్లు వారు పేర్కోన్నారు. మండల నూతన కమిటి సభ్యులను మండల వివిద పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కృష్ణయ్య, సత్యనారాయణ, బాలయ్య, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 10): బుధవారం రాత్రి ఎస్ఐ రాంబాబు ఎస్ ఓ టి ఎల్ బి నగర్ సిబ్బంది సంయుక్తంగా కొందరు పేకాట ఆడుతున్న సమాచారంతో ప్లాట్ నెంబర్ 11 జిల్లెల్లగూడ రైడ్ చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని గుర్తించి వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని విచారించగా వారి పేర్లు గుర్రం వెంకటరెడ్డి, ఎస్. ప్రవీణ్ కుమార్, అనిల్ రెడ్డి, ఆర్ శ్రీనివాసరావు, కే రమేష్ రెడ్డి,బి. కృష్ణమూర్తి, వారి వద్ద నుండి ప్లయింగ్ కార్డ్స్ నాలుగు సెట్లు నగదు 25వేల 120 రూపాయలు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని మీర్పేట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సీఐ నాగరాజు తెలిపారు.

# ఎన్ఎంహెచ్ కాంట్రాక్టు ఉద్యోగులకు 510 జి.ఓతో అన్యాయం



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 10) ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులకు 510 జీవోలో అన్యాయం జరిగిన 4000 మందికి న్యాయం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు డిమాండ్ చేశారు. బుధవారం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు న్యాయం చేయాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కలిసిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నేషనల్ హెల్త్ మిషన్(ఎన్ హెచ్ ఎం) పనిచేయుచున్న దాదాపు 17వేల మంది కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, తెలంగాణ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ ఆర్.వీ.కర్ణన్ యూనియన్ ప్రతినిధులతో చర్చించి దానితో యూనియన్ ప్రతినిధులు ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ ను కలిసి జీతాలు ప్రతినెలా 5 వ తేదీ లోపు జీతాలు అందే విధంగా చూస్తానని, ఆర్ వి కర్ణన్ కమిషనర్ హామీ ... పి.ఆర్.సి సందర్భంగా రావలసిన ఏడు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు ఎన్ నరసింహ వారికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఉద్యోగుల పరిస్థితిని గమనించి రాష్ట్ర ప్రభుత్వంతో నిధులు సమకూర్చి ఉద్యోగులకు జీతాలు చెల్లించినందుకు వారికి అభినందిస్తూ పుష్ప గుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... 510 జీవోలో అన్యం జరిగిన వాళ్లందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగుల బాలసుబ్రమణ్యం , రాష్ట్ర ఎన్ హెచ్ ఉపాధ్యక్షులు సరికొండ సురేష్ గౌడ్ , ఆయుష్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ .శ్రీనివాస్ , లోకేష్ , న్యూట్రిషన్ కౌన్సిలర్ గణేష్, జ్యోతి, వరలక్ష్మి, టీ.బీ. అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమశేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల వసతిగృహాన్ని సందర్శించిన ఏటిడిఓ వెంకటయ్య





ఆమనగల్లు, మేజర్న్యూస్ (జూలై 10): ఆమనగలు పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహాన్ని బుధవారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి ఉడుతనూరి వెంకటయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహ రికార్డులు, పరిసరాలు, విద్యార్థినీలకు సిద్ధం చేసిన వంటకాలతో పాటు వసతగృహ ఆవరణలోని మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినీల సామర్థ్యాన్ని తెలుసుకొని వసతిగృహ అధికారి రామచంద్రయ్యకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థినీలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని వసతిగృహ అధికారి రామచంద్రయ్యకు సూచించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీలకనుగుణంగా మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఏటిడిఓ వెంకటయ్య తెలిపారు. ప్రైవేటు కార్పొరేట్కు దీటుగా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఫలితాలు సాధిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థినీల వ్యక్తిగత శుభ్రతపై ఉపాధ్యాయినీలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విమల, కవిత, జ్యోతి, సల్మా, కీర్తి, సాంబవి, సునీత, పద్మ, సంతోష్, లక్ష్మి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# చందన్ వెళ్లి పారిశ్రామిక కార్మికుల శ్రమను దోచుకుంటున్న కంపెనీ యాజమాన్యాలు

**- సిఐటియు చందన్ వెళ్లి పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ అల్లి దేవేందర్**



షాబాద్ మేజర్ న్యూస్ ( జూలై 10 ) :ఈరోజు దేశవ్యాప్తంగా కార్మికుల కోర్కెల దినాన్ని చందన వెళ్లి పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చందన్ వెళ్లి పారిశ్రామిక క్లస్టర్ సిఐటియు కన్వీనర్ అల్లి దేవేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తామని ప్రకటించింది లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల 8 గంటల పని విధానం పోయి 12 గంటలకు చేరుకుందని అన్నారు చందన్ వెళ్లి పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులతో యాజమాన్యాలు 12 గంటలు పని చేయిస్తూ అతి తక్కువ వేతనాలు ఇస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని అన్నారు పరిశ్రమలలో ఎన్నో ప్రమాదాలు జరిగినా కార్మిక శాఖ అధికారులు స్పందించలేరు అనేక ప్రమాదాలలో కార్మికులకు గాయాలయ్యాయని పరిశ్రమ యాజమాన్యాలు మాత్రం పట్టించుకోవడం లేదు కార్మిక శాఖ అధికారులు కార్మికుల యాజమాన్యాలతో కుమ్మక్కై కార్మికుల సంక్షేమాన్ని విస్మరించాలని అన్నారు చందన్ వెళ్లి పారిశ్రామిక ప్రాంతంలో ఏ కార్మికునికి అన్యాయం జరిగిన వారికి సిఐటియు ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు క్లస్టర్ కమిటీ సభ్యులు నరసింహ సత్తయ్య రాములు నరసింహ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# రియల్టర్ దారుణ హత్య



షాద్నగర్, మేజర్న్యూస్ (జులై 10) : ఓ రియల్టర్ను దారుణంగా హత్య చేసిన ఘటన బుధవారం షాద్నగర్లో చోటుచేసుకుంది. మృతుని భార్య తెలిపిన వివరాల ప్రకారం... బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ హైదర్షాకోట్కు చెందిన కమ్మరి కృష్ణ అనే రియల్టర్ను ఫరూఖ్నగర్ మండల పరిధిలోని కమ్మదనంలో ఉన్న తన ఫాంహౌస్లో గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు తెలిపారు. బాబా అనే వ్యక్తి కమ్మరి కృష్ణ రెండు చేతులను పట్టుకోవడంతో ఇద్దరు గుర్తు తెలియని దుండగులు కత్తితో అతని గొంతు కోసి హత్య చేశారని మృతుని భార్య మీడియాకు వివరించింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన కమ్మరి కృష్ణను శంషాబాద్లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు తెలుస్తుంది. ఈ హత్యకు సంబంధించి పూర్తి వివరాలు



తెలియరాలేదు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని హత్యకు సంబంధించి భూ వివాదాలే కారణమా..? లేక డబ్బు వ్యవహారమా..? మరే ఇరతకారణాల అనే కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు సమాచారం. ఈ ఘటనతో ఒక్కసారిగా స్థానికంగా కలకలం రేపింది.

# నిధుల కోసం సీఎంకు వినతి

**–నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి**





చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూలై 10)చేవెళ్ల నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు, రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుములు రేవంత్ రెడ్డిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏలగంటి మధు సూదన్ రెడ్డి, మరియు మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి ఉన్నారు.

# గుడిలో హుండీల దొంగతనం

**పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు**



కేశంపేట్, మేజర్ న్యూస్ (జూలై 10) : కేశంపేట్ గ్రామంలో గల శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గుడి నందు మంగళవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు హుండీ తాళం పగలగొట్టి అందులోని డబ్బుని దొంగిలించుకుపోయినారు. అని ఆలయ పూజారి దిద్యాల బ్రహ్మాచారి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకొని. పక్కనే ఉన్న వెంకటేశ్వర స్వామి గుడి మరియు మైసమ్మ దేవత గుడుల ముందు గల హుండీలు కూడా పగలగొట్టుటకు దొంగలు ప్రయత్నం చేశారు. దర్యాప్తు చేసి హుండీ లు పగలగొట్టి దొంగిలించిన దొంగలను పట్టుకునేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మారం (వేగవంతం) చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కేశంపేట ఎస్సైగా టీ. రాజ్ కుమార్

**నాయకులు అభినందనలు తెలిపారు**





కేశంపట్ మేజర్ న్యూస్ (జూలై 10) : కేశంపేట నూతన ఎస్సై గా టీ. రాజ్ కుమార్ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఎస్సై గా విధులు నిర్వహించిన లింగం హైదరాబాద్ లోని కూకట్ పల్లి కీ బదిలీ పై వెళ్లారు. శంషాబాద్ నుంచి వచ్చిన రాజ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు.పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. నూతన గా పదవి బాధ్యతలు చేపట్టిన రాజకుమార్ కి కేశంపేట్ కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు అనసూయ (ముదిరాజ్) మరియు మణెమ. లలిత. సుజాత. లక్ష్మిదేవి. అస్మా.మహాలిగమ్మ.అరుణ. శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

# అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పట్టబడ్డా మద్యం బాటిల్లను ధ్వంసం చేసిన పోలీసులు



మొయినాబాద్ మేజర్ న్యూస్ :అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బెల్ట్ షాపులు ఫామ్ హౌస్ లో పట్టుబడ్డ మద్యం బాటిల్లను పోలీసులు ధ్వంసం చేశారు రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్లలో పట్టుబడ్డ మద్యం బాటిల్ ను బుధవారం లాండ్ ఆర్డర్ పోలీసులు ఎక్సైజ్ పోలీసులు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో 8550 లీటర్ల మద్యం చీప్లికలరు బీర్ బాటిల్ లను జెసిబి తో ధ్వంసం చేశారు గత అసెంబ్లీ ఎన్నికల అప్పటినుండి మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3028 లీటరు నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 570 లీటర్ల మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 765. 38 లీటర్ల శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 1200 .34 లీటరు మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో 888.34 లీటరు చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 1140 లీటర్ల మద్యం బాటిల్లను పట్టుకున్నారు వాటిని బుధవారం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణకు తీసుకొచ్చి రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ అడిషనల్ డీసీపీ విజయ్ కుమార్ ఆబ్కారి శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి సిఐ ప్రదీప్ సమక్షంలో జెసిబి తో ధ్వంసం చేశారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు

